

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 18 ఆగష్టు 2024 16పేజీలు


### సామాజిక కార్యక్రమాలలో

## జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి అభినందనీయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ప్రతీ ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలి
-72 మంది గ్రామీణ యువతీ, యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేసిన ప్రభుత్వ విప్



**సూర్య రాజన్న సిరిసిల్ల**

శాంతి భద్రతలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ జిల్లా పోలీసులు విశేష కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కొనియాడారు. శనివారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన డ్రైవింగ్ లైసెన్స్ ల అందజేత (మిగతా 2లో)



### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని

## ఓటరు జాబితాలో నమోదు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి
- ఆగస్టు 20 నుంచి బి.ఎల్.ఓ ఇంటింటి సర్వే చేపట్టాలి
- అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల
- నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ
- ఓటరు నమోదు కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో సమావేశం
- ఓటరు జాబితా సవరణ 2025పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో నమోదు చేస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా (మిగతా 2లో)



### అధిక లోడుతో ఊడిన

## ఆర్టీసీ బస్సు టైర్లు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం చల్గల్ నుండి మోరపల్లి శివార్లలో శనివారం నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనకవైపు రెండు టైర్లు ఉడిపోయాయి. దీంతో బస్సు అదుపు తప్పి ఒక వైపుకు వంగిపోయింది. ప్రయాణికులు అందరు కేకలు వేయగా డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. సంఘటన జరిగిన సమయంలో బస్సులో సుమారు 100 కు పైగా ప్రయాణికులు ఉన్నారు. వీరిలో మహిళా ప్రయాణికులే అధికంగా ఉండటం గమనార్హం. బస్సు జగిత్యాల నుండి ఖానాపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.







### అధికారులంతా విసిబిల్

## పోలీసింగ్‌కి ప్రాముఖ్యత పెంచాలి

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత పెంచాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అన్నారు.కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు శనివారంనాడు కమీషనరేటులోని అన్ని విభాగాల అధికారులు, పోలీస్ స్టేషన్‌ల ఎస్ . హెచ్ . ఓ. లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు , నగరంలో వార్డుల సందర్శనలు పెరగాలన్నారు. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు.సంబంధిత ప్రాంతాల్లో శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తినదని తెలిసిన వెంటనే స్పదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డయల్ 100 ద్వారా వచ్చే ప్రతీ ఫిర్యాదును వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య (మిగతా 2లో)



# సామాజిక కార్యక్రమాలలో జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి అభినందనీయం

**(మొదటి పేజీ తరువాయి)**

కార్యక్రమానికి ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చొరవతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళ ఏర్పాటు చేసి రుద్రంగి ,వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువతి యువకులకు అవగాహన కల్పించి,వారి నుండి దరఖాస్తులు స్వీకరించి స్వీకరించారు. డ్రైవింగ్ లైసెన్సు కి సంబంధించిన ఆన్లైన్ పరీక్ష పై అవగాహన కల్పించి, పరీక్షలో అర్హత సాధించిన 72 మందికి శనివారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,రవాణా శాఖ అధికారులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లైసెన్స్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక స్పృహతో మంచి కార్యక్రమానికి నాంది పలికారని, .జిల్లా పోలీస్ శాఖ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో శాంతి భద్రతలను కాపాడుతునే విన్నూత కార్యక్రమాలతో ప్రజలకు చేరువ అవుతున్నారని అన్నారు.పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.డ్రైవింగ్ వచ్చి అర్హులైన వారందరూ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.ప్రమాదాలు జరిగిన సందర్భాలలో మొదటగా అడిగేది లైసెన్స్ అని , ప్రమాదాలు జరిగిన సమయాల్లో లైసెన్స్ కలిగి ఉండటం వలన ప్రమాద భీమా లాంటివి వర్తిస్తాయన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు తీసుకుంటున్న చర్యల పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు. లైసెన్స్ మేళ కార్యక్రమంలో భాగంగా ఐ డి టి ఆర్ సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న యువత స్వయం ఉపాధి వైపు వెళ్లాలనుకుంటే ప్రభుత్వ తోడ్పాటు కూడా అర్హులందరికీ ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ వాహనాల తనిఖీ సమయాల్లో అధిక సంఖ్యలో వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని గుర్తించామని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని అన్నారు.జిల్లాలో లైసెన్స్ తీసుకోవడానికి చాలా మంది వాహనదారులు పడుతున్న ఇబ్బందులు, అవగాహన లేమి అంశాలను పరిగణనలోకి తీసుకొని పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్ణిత రుసుముతో దశల వారిగా లైసెన్స్ మేళ నిర్వహించి లైసెన్స్ లు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, డీటీఓ లక్ష్మణ్ ,సి.ఐ లు ,ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి)**

పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు. వయసు మళ్ళిన, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని సంవత్సరాల పాటు సత్ప్రవర్తనతో మెదిలే వారిని గుర్తించి వారిపై గల షీట్ లను సమీక్షించి వాటిని తొలగించాలని సూచించారు.దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలుపై ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధతో , ఏర్పడే సమస్యలకు తదనుగునంగా కేసులు నమోదు చేసి వాటిని అమలు పరచాలన్నారు. సంఘటనకు అనుకూలంగా నమోదు చేయు సెక్షన్ల విషయంలో సందేహాలు ఏర్పడితే సీఐడీ విభాగ ఆధీనంలో ఏర్పాటు చేయబడిన ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెల్ ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు . ఇటీవల అక్రమ గంజాయి రవాణా, వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిషనరేట్ స్థాయిలో నార్కోటిక్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామని దాని సహాయంతో క్షేత్రస్థాయిలో దృష్టి కనబరచి ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు.సైబర్ నేరాల్లో నియంత్రణకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్ లను నియమించామని, సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి , బాధితులకు సహకరించి 1930 కి , ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి సమాచారం అందించి అకనాలెడ్జ్ ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.కమిషనరేట్ స్థాయిలో సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యాలయం ఎప్పటికప్పుడు కమిషనరేట్ స్థాయిలో జరిగే నేరాలు అడ్డుకట్టవేసేందుకు పనిచేస్తుందన్నారు. డివిజన్ ల వారిగా రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేసారు. ఒకే చోట పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికీ గల కారణాలను తెలుసుకుని అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే పెండింగ్ వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని అమలయ్యేలా చూడాలన్నారు.అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం , పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేయటమే గాక, వీలైనంత తొందరగా ఛార్జ్ షీట్లు సైతం దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లు శ్రీనివాస్ (సి.ఎస్.బి), నరేందర్, వెంకటరమణ, విజయ్ కుమార్, కాశయ్య లతో పాటుగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు

**(మొదటి పేజీ తరువాయి)**

సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు.ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వికరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రుపోందించాలని తెలిపారు.ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు.

ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో శ్రావణ మాసంలో నిర్వహించే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ పోలోర్ఘు చరణాచార్యులు చే ప్రాతః కాలమున అభిషేకములు చేసి , విశేష అలంకరణలతో ముస్తాబైన ఉత్సవ మూర్తులకు కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్, పోరండ్ల భాస్కర్, ఎలిగేటి రాములు, ఇప్పనపెల్లి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, కత్తి రమేశ్, గొల్లపెల్లి శ్రావణ్, మామిడాల నిరంజన్, కట్ట సత్యం, పోతు రాజు, పిట్టల సత్యం, మల్లేశం, దుంపేటి కొండయ్య, మామిడాల సత్యం, చల్ల అనుష్ పురప్రముఖులు పట్టణ ప్రజలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతి రూపమే రక్షాబంధన్

**- బిజెపి మండల అధ్యక్షులుసింగిరెడ్డి తిరుపతి రెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**





ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఇల్లందకుంట, శ్రీరాములపల్లి, కనగర్తి, సిరిసేడు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల మధ్య బంధాన్ని చాటే పండుగ రాఖీ పండుగ అని, రాఖీ అంటే రక్షణ అని, బంధన్ అంటే సూత్రం కట్టడం అని అర్థం ఈ రాఖీ పండుగనే రక్షాబంధన్ అని పిలుస్తామన్నారు. అన్నదమ్ములు విజయం వైపుగా అడుగులు వేయాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సోదరి రాఖీ కడుతుంది అన్నారు. నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అని విద్యార్థులతో పలికిస్తూ ఒకరినొకరికి రక్షాబంధన్ కట్టించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, దురిశెట్టి ఓంకార్, కొత్త శ్రీనివాస్, స్వామి దాసు, మామిడి విజయ్ రెడ్డి, సమ్మెట వికాస్, శీలం సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి హనుమాన్ దేవాలయంలో అన్నదానం దీపారాధన

**సూర్య కొత్తపల్లి**

బీ కొత్త పల్లి పట్టణంలోని మార్కండేయ కాలనీ లోగల వీర హనుమాన్ దేవాలయంలో 25 వార్షికోత్సవ సందర్భంగా హనుమాన్ కి అభిషేకం శివాభిషేకం హెూమం అన్నదాన కార్యక్రమం దీపారాధన భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వీర హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , కమిటీ అధ్యక్షులు కట్ల కవిత మహేందర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, పట్టణంలోని కౌన్సిలర్లు, బిజెపి సీనియర్ నాయకులు వాసాల రమేష్, కమిటీ ఉపాధ్యక్షులు సుంకసత్యం, చిటు కూరి శ్రీనివాస్ గొల్లపల్లి మల్లికార్జున్ ,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సంయుక్త కార్యదర్శి పెంటి శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్వాల్ శ్రీధర్ కమిటీ సభ్యులు వేముల మహేందర్ కళ్యాణ అశోక్ అరిసెట్టి లక్ష్మణ్ పెంటి శ్రీకాంత్ మేకల పోచమ్మలు పాల్గొన్నారు.



## కొలకత్తా మెడికో విద్యార్థిని పై అత్యాచారారం చేసిన

# నిందితులను కఠినంగా శిక్షించాలి

### - కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**

పశ్చిమ బెంగాల్ లో అర్.జి.కార్ ప్రభుత్వ దవాఖానలో పి.జీ చదువుతున్న ఒక విద్యార్థిని పై ఆగష్టు 9వ తేదీన ఉదయం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు అదే ధవాఖానలో విధుల మాటున అతి క్రూరంగా జంతువుల వలే సామూహిక అత్యాచారం చేసి చంపేసిన మృగాల అవయవాలు అనగా అంగం, కాళ్ళు, చేతులు, నాలుక, కళ్లు తీసివేసే విధంగా చట్టాలలో మార్పులు తీసుకువస్తేనే ఇలాంటి అత్యాచారాలు భవిష్యత్ లో జరగకుండా ఉంటాయని కరీంనగర్ జిల్లా ఐ.ఎం.ఏ డాక్టర్స్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా బేతి మహేందర్



రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లోని ఒక ప్రభుత్వ వైద్య కళాశాలలో 36 గంటల డ్యూటీ చేస్తున్న మెడికల్ పి.జీ విద్యార్థిని పై అతి క్రూరంగా సామూహిక అత్యాచారం, హత్య సంఘటన జరుగుతే ఆ వైద్య కళాశాల యాజమాన్యం ఆ విద్యార్థి తల్లిదండ్రుల పక్షాన నిలువకుండా పాశవికంగా సామూహిక అత్యాచారం చేసిన నిందితుల పక్షాన ఉండి ఆ సామూహిక అత్యాచారం, హత్య చేసిన నిందితుల పక్షాన నిలిచి ఆ సంఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం, సాక్ష్యాలుగా ఉన్న సి.సి కెమెరాలు ఉన్న రూమ్ లను ధ్వసం చేసి కూలగొట్టడం, శాంతియుత నిరసన తెలుపుతున్న డాక్టర్స్ పై వందల మంది తృణమూల్ గుండాలు దాడి చేయడాన్ని చూస్తుంటే అక్కడి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల హస్తం ఈ హత్య వెనుక ఉందనే విషయం స్పష్టమవుతున్నదని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ ధర్నాకు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి. రఘువీర్, కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సుడా పరిధిలో ఎల్ఆర్ఎస్,ప్లానింగ్ అభివృద్ధి పనులపై సమీక్ష

### అక్రమార్కులకు నోటీసులు జారీ చేయాలన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సుడా పరిధిలో పెండింగ్ లో ఉన్న ఇరవై రెండు వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంభందించి,టిఎస్ బిపాస్ పర్మిషన్లపై, అభివృద్ధి పనులపై చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ ప్రవుల్ దేశాయ్‌తో కలిసి సమీక్ష చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంభందించి పూర్తి వివరాలు సేకరించాలని హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని దరఖాస్తుదారులను సంప్రదించి ప్రదేశాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.టిఎస్ బిపాస్ ద్వారా పొందిన పర్మిషన్లలో అవకతవకలు ఉంటే నోటీసులు జారీచేసి సరిచేయాలని పేర్కొన్నారు.సుడాకు చెల్లించాల్సిన రుసుము వసూలు విషయంలో నిక్కచ్చిగా ఉండాలని అదేవిధంగా అవసరమైన చోట అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు.అత్యవసర పనులు ఎక్కడెక్కడ అవసరమో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిపివో రవీందర్,సిపివో కోటేశ్వరావు,డిటిసిపి ఆంజనేయులు,ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ రొడ్డ యాదిగిరి,ఏఈ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో క్యాంప్ కార్యాలయం మీద దాడి పిరికిపందల చర్య

### -బిఆర్ఎస్ జిల్లా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్ టౌన్**



మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అధికారిక క్యాంప్ కార్యాలయం మీద కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఇది పిరికిపందల చర్యగా భావిస్తున్నామనీ బిఆర్ఎస్ జిల్లా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.కేసీఆర్ పాలనలో గత పది సంవత్సరాలు ఎక్కడకూడ హింసకు తావులేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా వారి పాలన సాగింది. కేసీఆర్ పాలనలో రాజకీయ పరమైన హింస లేకుండా ప్రభుత్వం కానీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కానీ ఇలాంటి దుందుడుకు చర్యలకు దూరంగా ఉన్నారని కానీ ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ హింసను ప్రేరేపిస్తుంది. వారికి ఉన్న నీచమైన చరిత్రకు మరోసారి కాంగ్రెస్ పార్టీ తెరలేపింది. కాంగ్రెస్ చేస్తున్న హింసాత్మక రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. ఇలాంటి దాడులు మనుకాకపోతే తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మరి ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారులు మీకు ప్రజా క్షేత్రంలో ప్రజాస్వామ్య పద్ధతిలో మీకు బుద్ధి చెబుతారని అన్నారు.

## మహిళయువ డాక్టర్ పై హత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### - డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

**సూర్య కరీంనగర్ టౌన్**



కోల్కతాలో ఆర్ జి కె ఆర్ మెడికల్ కళాశాలలో యువ డాక్టర్ మహి ళపై హత్యాచారం చేసిన దుండ గులను తక్షణమే కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక మంకమ్మ తోట డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ కోల్కత్తాలో యువ మహిళ డాక్టర్ పై హత్యాచారం చేసిన దుండగులను తక్షణమే శిక్షించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఒక మెడికల్ కళాశాలలోనే ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టంకరమని ఆయన అన్నారు. దేశంలో రోజురోజుకు మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిఘవర్గాలు ఎప్పటికప్పుడు వీక్షించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. దేశంలో మహిళలపై అగత్యాలు హత్యాచారాలు జరగకుండా జరగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో దేశంలో మహిళలపై అత్యాచారాలు అగత్యాలు జరగకుండా సెమినారు సదస్సులు ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో సదస్సులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి లక్ష్మతి నాయక్ నాయకులు అజయ్ రాజు రాజేందర్ వంశీ కృష్ణ అభిలాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు రక్షాబ ంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థులు రక్షాబంధనం కట్టుకున్నారు .ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు వస్తుంది...

### - బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

**సూర్య తిమ్మాపూర్**

ఉత్తమ సేవలందించే వారికే ప్రజలనుండి, ప్రభుత్వాలనుండి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.రామక్రిష్ణకాలనీ గ్రామస్థాయిలో విధులు నిర్భహిస్తున్న అంగన్వాడి ఉద్యోగులు ఫరీదా,గంగు సునీత,చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ (1098) జిల్లా కో-ఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఆవుల సంపత్ లను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో పాటుగా యంత్రాంగం ప్రశంసాపత్రాలతో అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో వారికి శాలువాలతో సన్మానం చేసి, మిఠాయిలు తినిపించి అభినందించారు.ప్రజలకు మరిన్ని సేవలంధించి రాష్ట్ర స్థాయిలో పేరొచ్చేలా కృషి చేయాలని,గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంటూ సహకరిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎడ్ల భూంరెడ్డి, వేల్పుల ఓదయ్య, రావులకారి రాజు, కిన్నెర ముత్తిలింగం,దుర్గుంటి శేఖర్ రెడ్డి,శాబోలు గణేష్,సిద్ధ శ్రీనివాస్,పండుగ రాజయ్య, నిమ్మకాయల కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గోవులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి

### - గోరక్షకులకు అండగా ఉండాలి.

### - హిందూ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగి అతిథి మహారాజ్

**సూర్య తిమ్మాపూర్**



గోవులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటూ, గోరక్షకులకు అండగా ఉండాలని హిందూ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగి అతిథి మహారాజ్ స్వామీజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శ్రావణమాసం సందర్భంగా గోవులకు పూజలు చేసే క్రమంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ లోని మిషన్ వందే గోమాతరం సంస్థ వ్యవస్థాపకులు సీపెల్లి వీర మద్విరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో శనివారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 50 మంది శిష్య బృందం సమక్షంలో స్వామిజి ఆధ్వర్యంలో గోవులకు విశేష పూజలు నిర్వహించారు.గోవు పాలు తల్లి పాలతో సమానమని అందుకే గోవును గోమాత గా భావిస్తామని తెలిపారు గోవులను రక్షించే ఉద్దేశ్యంతో పోరాడే వారిపై కేసులు పెట్టి వీధించే చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ ప్రతీ రోజూ గోవులపై దారుణమైన ఆకృత్యాలు జరుగుతున్నా కూడా స్థానిక అధికార యంత్రాంగం పట్టించుకోవడం అన్నారు.కబేలాలకు తరలించే గోవులను రక్షించే విదంగా హిందూ సంస్థలు పనిచేయాలని సూచించారు.గోవులను రక్షించే కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉండాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మిషన్ వందే గోమాతరం సంస్థ సభ్యులు వేణు,విహెచ్ పి జిల్లా నాయకులు ఉట్కూరి రాధాకృష్ణా రెడ్డి,న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి,ఎడ్ల భూంరెడ్డి,మొలుగూరి కిషోర్,వేల్పుల ఒదయ్య,మార్క హరి క్రిష్ణ,దుర్గుంటి శేఖర్ రెడ్డి,సిద్ధ శ్రీనివాస్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

## వివేకానంద విద్యానికేతన్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక భగత్ నగర్ లోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో రక్షాబంధన్ ముందస్తు వేడుకలు చిన్నారులచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాఖీలు కట్టి సీట్లు పంచుతూ సందడి చేశారు. చిన్నారులు స్వయంగా, సృజనాత్మకంగా తయారు చేసిన రాఖీలను రక్షగా కట్టారు.వేడుకల్లో పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి దేశమంతటా ఈ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఒకరికి ఒకరు రక్షగా ఉండడం, కుల, మత, ప్రాంతీయ సమానతలను,సౌభాతృత్వాన్ని విద్యార్థుల్లో పెంపొందించేందుకు వేడుకలు తోడ్పడతాయన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మిథున్ జే మిస్త్రి, ఏ వో తుంగాని సంపత్, వైస్ ప్రిన్సిపాల్ సాగర్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

This is to inform all the public that I, Gunti Jaya Krishna s/o Vamshi Krishna, Working Student, Town & Post Konapur, Mandal Sarangpur, District Jagityala pin 505529, am Gunti Jay Krishna from 19/05/2022. This name cha nge is done by Gazetted Offi cer Group-A in Aadhaar card.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

సూర్య జగిత్యాల

-వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసులను ఆర్డీవో విచారణలు జరిపారు. ఈ సందర్భంగా సారంగపూర్ మండలం అర్పపల్లి గ్రామానికి చెందిన లక్కడి గంగవ్వ ,ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామానికి చెందిన దర్శనాల భూమలింగంలు వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద తమకు న్యాయం చేయాలని ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు ఫిరా



్యదు చేశారు. ఈ మేరకు భాదితుల కొడుకులు, కోడళ్లను,ఆర్డీవో విచారించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లాకమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపించారు.ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకులని,కొడళ్లను వాంగ్మూలంలను, సాక్ష్యాధారాలు పరిశీలించారు.అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆదేశించారు.కని పెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రుల పోషణ,సంరక్షణ బాధ్యతలపై కొడుకులకు,కోడళ్ళకు ఆర్డీవో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కమిటీ ప్రతినిధులు వి.ప్రకాష్ రావు,గౌరిశెట్టి విశ్వనాథం, సీనియర్ సహాయకులు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య,తదితరులున్నారు.

## రోడ్డుపై వరి నాటేసి నిరసన

సూర్య బీర్పూర్



బీర్పూర్ మండలంలోని చర్లపల్లి గ్రామంలో వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా చెడిపోవడంతో పాటు ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు వాహన దారుల రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా గ్రామానికి చెందిన యూత్ సభ్యులు శనివారం బురదమయమైన ప్రధాన రహదారిపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు రహదారులు బురదమయం కావడంతో ఆర్టీసీ బస్సులు, టాటా ఏసీలు, ఆటోలు గ్రామాల్లోకి రాకపోవడంతో జగిత్యాల,ధర్మపురి వంటి పట్టణాలకు వెళ్లడానికి పక్క గ్రామమైన కండ్లపల్లి వరకు నడుచుకుంటూ వెళ్లి రాకపో కలు సాగించాల్సి వస్తుందని యూత్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు స్కూలు వాహనాలు సైతం గ్రామంలో కి రాకపోవడంతో పాఠశాలకు వెళ్లడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూత్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతి నిధులు మారుమూల గ్రామమైన చర్లపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామం లోకి ప్రభుత్వ ,ప్రైవేటు వాహనాలు వచ్చే విధంగా రహదారి నిర్మాణానికి మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని యూత్ సభ్యులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజేష్ , పోతుకంటి శ్యాం సుందర్, కోలపాక అజిత్, వినోద్ అజ్మీరా సాగర్, సాయి, గణేష్, సురేష్, ప్రేమ్, నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

సూర్య -కోరుట్ల



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్యర్యంలోరాఖీ పౌర్ణమి పండుగ ను పురస్కరించుకొని ప్రజాపిత బ్రహ్మకుమరీ అక్కయ్య లు లయన్స్ క్లబ్ సభ్యులకు రక్షాబంధన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రక్ష బంధన వేడుకలు కల్లూరు రోడ్ లో గల ఈశ్వరీయ బ్రహకుమారి విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి అక్కయ్యలు మాట్లాడుతు మన దేశ యువత చెడు దారిలో పోకుండా కాపాడవలసిన బాధ్యత మన అందరిదీ అని, ముఖ్యముగా విద్యార్థులు చెడుకు బానిస కాకుండా వారి రక్షణకు కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అద్యక్షులు కుందారపు మహేందర్, కార్యదర్శి శ్రీగద్దే నరేంద్ర, కోశాధికారి కొమ్ముల జగపతి రెడ్డీ, జిల్లా నాయకులు ఆడెపు మధు,అల్లాడి ప్రవీణ్, గుంటుక చంద్ర ప్రకాష్, పోతని ప్రవీణ్ కుమార్, చాప కిషోర్, కొమ్ముల జీవన్ రెడ్డి, పోలాస రవీందర్, కొండబత్తిని కృష్ణ ప్రసాద్, పడాల నారాయణ గౌడ్, తునికి రాజేష్ పాల్గోన్నారు.

## ఉద్యోగంలో కూడా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

-ఏఈఈ ఉద్యోగం సాధించిన మణిరాజ్‌కు ఘన సన్మానం

సూర్య- కోరుట్ల



ఉద్యోగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, పేద ప్రజలకు సేవలు అందించాలని ఆల్ ఇండియా సంఘ నాయకులు కోరారు .గత కొన్ని రోజుల క్రితం రాష్ట్రంలో వెలుబడిన అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాల నియామకంలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని చంటి మణిరాజ్ ఉద్యోగం సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ సన్మాన కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఉద్యోగాలు సాధించినా యువకులను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి, సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత విద్యపై దృష్టి చారించాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని కోరారు. ఏ రంగంలో రాణించాలన్న ప్రతి వ్యక్తికి విద్య ఎంతో అవసరమని తెలిపారు. యువత అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు. తమ ప్రాంతం నుండి ఏఈ ఈ ఉద్యోగాలు పొందడం తమకెంతో గర్వకారణమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన చూపిన మార్గంలో పేదలకు న్యాయం జరిగేలా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్ ,కంభ ఆనంద్, మ్యాకల మహేష్, సామల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, సామల గంగా నరసయ్య, మగ్గిడి వెంకటి, సామల దశరథం, సామల రాజనర్సయ్య , ఎడ్ల ప్రభాకర్, చంటి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు అవగాహన

సూర్య జగిత్యాల



జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్ర బృందం వారు నిర్వహిస్తు న్న100 డేస్ స్పెషల్ అవేర్నెస్ ఫర్ సంకల్ప్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమె న్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల జగిత్యాలలో, జ్యుడీషియరీ, సఖి వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని మాట్లాడుతూ మిషన్ శక్తి స్కీమ్ గురించి, లింగ సమానత్వం గురించి, లింగ వివక్షత గురించి, పొక్సో చట్టాల గురించి, భేటీ బచావో భేటీ కూడా గురించి వివరించారు. ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. ఆడపిల్లల పై వివక్షత, ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి, హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది. మహిళ హక్కులు, రక్షణల గురించి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి తెలిపారు..సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య మాట్లాడుతూ సఖి అందించే సేవలు గురించి,181,1098, చైల్డ్ హెల్ప్ లైన్ తదితర హెల్ప్ లైన్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుచరిత, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ లాయర్ లక్ష్మణ్, జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, పాఠశాల బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో రెండు నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు

సూర్య బీర్పూర్



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నూతనంగా కొత్త గ్రామపంచాయతీలు గా మంగేలా లోని గోండుగూడెం, నరసింహుల పల్లె లోని ఇంద్రనగర్ లను ఏర్పాటు చేశారు. మండలంలో మధిర గ్రామాలుగా ఉన్న గ్రామాలను పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం గా నూతన గ్రామ పంచాయతీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ జులై 15న విడుదల చేయగా ఆగస్టు 15 న అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గోండు గూడెం గ్రామ ఆదివాసులు గ్రామంలో ఉన్న కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు ఆదివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రం భీమ్రావు, తోడసం రాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పూర్క రామచందర్, అర్క భీమ్, జలపతి, శ్రీనివాస్, లక్ష్మణ్, సీతారాం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల న్యాయమైన కోరిక తీర్చడం ప్రభుత్వం బాధ్యత

– ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్

సూర్య జగిత్యాల

జర్నలిస్టుల న్యాయమైన కోరిక తీర్చడం ప్రభుత్వం బాధ్యత అని జగిత్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష 15వ రోజుకు చేరుకుంది.శనివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. ప్రజలందరికీ ఏ సమస్య వచ్చిన ఆ సమస్యను తీర్చడంలో ముందుండే



జర్నలిస్టుల సమస్య ను తీర్చడం లో కాలయాపన ఎందుకు జరుగుతుంది అని ప్రశ్నించారు. జర్న లిస్టుల సమస్య పరిష్కారమయ్యే వరకు తాము మద్దతు గా నిలుస్తామన్నారు.సంఘీభావం ప్రకటించిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీని వాస్, కప్పల శ్రీకాంత్, గుడికందుల మహేష్, బాసెట్టి ప్రభాకర్, కోటగిరి సందీప్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి లతోపాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం రోడ్డెక్కిన డాక్టర్లు..

## - అత్యాచార, హత్య నిందితులను ఉరి తీయాలని డిమాండ్..

## - ఐఎంఏ ఆద్వర్యంలో ర్యాలీ, ఆసుపత్రులు బంద్

**సూర్య మెట్‌పల్లి**

కోల్‌కతాలో చోటుచేసుకున్న పీజీ వైద్యురాలి పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని మెట్‌పల్లి పట్టణంలో వైద్యులు 24 గంటలు ఓపి సేవలను నిలిపి వేసి రోడ్డెక్కారు. మెడికల్ విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం పట్టణంలోని అంబేద్కర్ పార్క్ నుండి పాత బస్టాండ్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం లో ఆర్డీఓ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసి, పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగసాగర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు లు మాట్లాడుతూ. గత తొమ్మిది రోజుల క్రితం కోల్ కతా లో ఆర్జి కర్ మెడికల్ కళాశాల లో పీజీ వైద్యురాలి పై అత్యాచారం చేసి అతి




కిరాతకంగా హత్య చేసిన ఇప్పటివరకు నిందితులపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, అక్కడి ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అనిపిస్తుందని. కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి నిందితులను ఉరి తీసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తోటి వైద్య విద్యార్థిని హత్యకు గురైతే వైద్య విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తుంటే స్వతంత్ర దినోత్సవం రోజు కొందరు గూండాలు విద్యార్థులపై దాడికి పాల్పడ్డారని ప్రజల ప్రాణాలను రక్షించే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను అమలు చేసినప్పుడే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు.వైద్యుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల ముందు సెక్యూరిటీని పెట్టాలని, అలాగే సీసీ కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాల ను సాక్ష్యాలుగా పరిగణించి నిందితుల పై కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ ర్యాలీకి న్యాయవాదులు, కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, బీజేపీ, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రవి, త్రిలోక్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, హెప్సిబా, జాకబ్ కిరణ్, వెంకటేట్ రెడ్డి, త్రివేణి రెడ్డి, రాంచందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సాగర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## - రూ.23 లక్షలతో నూతన గోదాం నిర్మాణంకు భూమి పూజ

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో 23 లక్షలతో నిర్మిస్తున్న నూతన గోదాం నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు తో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సహకార సంఘాల ప్రాముఖ్యతను పెంపొందించారని, సహకార సంఘాలు బలోపేతం అయ్యే దిశగా వారు కృషి చేశారన్నారు. ప్రస్తుతం వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు ఎదిగాయని, వాణిజ్య బ్యాంక్ లతో పోటీపడి సహకార బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నా యన్నారు. రైతులకు ఉపయోగపడేలా ప్రతి గ్రామంలో గోదాంల



నిర్మాణం చేసుకుందామన్నారు. దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిందన్నారు. నిన్నటి రోజు 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసామని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామన్నారు రేషన్ కార్డ్ కేవలం కుటుంబ నిర్ధారణ మాత్రమేనని, అదే ప్రామాణికం కాదన్నారు.పలు సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారి కోసం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేసామ న్నారు. రుణమాఫీ కానీ రైతులు గ్రీవెన్ సెల్ అధికారులును సంప్రదించాలని, రైతులు పండించిన పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారురైతుల తరపున ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని, గతంలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు 10,000 నష్టపరిహారం అందించామని, రైతు భరోసాపై విధివిధానాలు ఖరారు అవుతున్నాయని అన్నారు.గతంలో అనర్హులకు రైతు బంధు ఇచ్చారని, రైతుబంధు పేరును రైతు భరోసాగా మార్చాం నిజమైన రైతలకు అందిస్తామని స్పష్టం చేశారు. వేములవాడ నియోజకవర్గనికి సంబంధించి 95 వేల ఎకరాలకు సాగు నీరు అందించే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును 1731 నిధులతో ఆనాడు మాల్యాల గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేసుకున్నామన్నారు.అప్పుడే ఫాజల్ నగర్ రిజర్వాను ,ప్రధాన కాలువల నిర్మాణం పూర్తి చేసుకున్నామని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టకు నీరందించే ప్రాజెక్టుల్లో అసెంబ్లీ పుస్తకాల్లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ను చేర్చడం జరిగిందన్నారు. రైతుకుసంబంధించిన ఏ ఇబ్బందినైనా అధిగమిస్తూ ప్రజాప్రభుత్వం ముందుకు పోతుందని పేర్కొన్నారు.

## స్థానిక సంస్థలఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలి

**సూర్య -కోరుట్ల**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పోటీ చేసి గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ నేత చాడవెంకటరెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్లో సుతారిరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్నారు .ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 100సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ప్రజా పక్షాన నిరంతరం సంక్షేమం కోసం పోరాడి సాధించింది.మోడీ ప్రభుత్వంలో పేదలకు రక్షణ లేదని కార్మిక చట్టాలు నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మలచిందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణం ఆసరా పెన్షన్లు ఇవ్వాలన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తామన్నారు.ముందుగా పార్టీ స్థలంలో ఎర్రజెండాను సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ఎగురవేశారు.సిపిఐ జాతీయ నాయకులు కలవేని శంకర్, సిపిఐ సీనియర్ నేతలు చెన్న విశ్వనాథం,ఎండి మౌలానా సుతారి రాములు, కొక్కుల శాంత, ఎన్నం రాధ, ఉస్మాన్, అక్రమ్, రామిల్ల రాంబాబు,గోధుర్ మురళి, భూమ రెడ్డి, వెన్న మహేశ్ దేవదాస్త తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సమాజ శ్రేయస్సు కొరకు తోడ్పడాలి

### - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**




రెడ్డి సమాజ శ్రేయస్సు కొరకు సభ్యులందరూ తోడ్పడాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రెడ్డి జన సంక్షేమ సంఘం జగిత్యాల సర్వసభ్య సమావేశం అధ్యక్షులు డా. ఎడమల శైలేందర్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. సెప్టెంబర్ ఒకటిన ఎన్నికలు నిర్వహించబడునని ఎన్నికల అధికారి నరసింహా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముస్కు గోపాల్ రెడ్డి, కోశాధికారి మల్లారెడ్డి, వెంకట రెడ్డి,నిశాంత్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, భోజి రెడ్డి, గౌతమ్ రెడ్డి,భూమరెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

### - ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్

**సూర్య జగిత్యాల**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని శనివారం తహసిల్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సమితి కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న కనీసం విద్యారంగానిపై చిత్తశుద్ధి లేదన్నారు. విద్యారంగానికి మంత్రిని కేటాయించుకోలేని దుస్థితికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు. గత పాలనలో పదేళ్లు విద్యార్థులు నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యార్థులను పట్టించుకోవడం దేవుడెరుగు కానీ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8500 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయి. వీటిని వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రేంబర్స్మెంట్లను విడుదల చేయాలి లేని పక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక రకాల ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్, జోనల్ ఇన్చార్జి ప్రశాంత్, వివిధ కళాశాల అధ్యక్షులు శివ, పవన్, రవి, విగ్నేష్, జస్వంత్, లావణ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విలాసాగర్ హైస్కూల్లో ముందస్తు రాఖీ వేడుకలు

**సూర్య బోయినపల్లి**



బోయిన్ పల్లి మండలంలోని విలా సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా రాఖి పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యా యులకు, విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీలు కట్టారు.పాఠశాల పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకోంది. అనంతరం ఈ సందర్భంగా బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు ప్రతీకగా నిలిచే ఈ రాఖీ పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో హిందూ సంప్రదాయ రీతిలో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో రక్షాబంధన్ వేడుకలు

**సూర్య -కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థినీ ,విద్యార్థులు ముందస్తు రక్షాబంధన్ వేడుక లలో భాగంగా పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులకు, సహ ఉద్యోగులకు అక్కడ ఉన్నటువంటి ప్రజలకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి రక్షాబంధన్ చేయడం జరిగింది.ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జగిత్యాల జిల్లా కలెక్టర్, కోరుట్ల తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్లకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రిజిస్ట్రేషన్ అధికార్లకు కోరుట్ల మున్సిపల్ కమిషనర్కి, టెలికం, పోస్ట్ ఆఫీస్ అధికారులకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందికి రక్షాబంధన్ చేయడం జరిగింది. అలాగే శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమానికి ప్రముఖ తెలుగు కవి ఆధ్యాత్మిక పండితుడు పూర్వ విద్యార్థి బట్టు హరికృష్ణ ,జగిత్యాల జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ లోకేషష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సనాతన ధర్మ విశిష్టతను రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతను, స్నేహపూర్వకమైన బంధాన్ని తెలియజేస్తు మాతృమూర్తుల బంధాన్ని ,అన్నదమ్ముల బంధాన్ని ,దేశం యొక్క సమాజసేవ బంధాన్ని మన దేశం బోర్డర్ లో అహర్నిశలు భద్రతతో కాపాడే జవాన్ల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.భిన్నత్వంలో ఏకత్వం అంటే నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అని తెలియజేయడం జరిగింది.విద్యార్థి దశ నుండి వారికి ఇలాంటి విషయాలు బోధించడం వలన వారికి భవిష్యత్తులో దేశభక్తి పెరిగి, సనాతన ధర్మ మార్గంలో పయనిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత స్థాయిలో ఉండేలా చేస్తుందని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు నీలిశ్రీనివాష్, వెంకటేష్ ,లింగారెడ్డి, అధ్యాపకులు మాతాజీలు విద్యార్థులు ప్రబంధకారిణి సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కింది

**-కేటీఆర్‌ను విమర్శిస్తే సహించేది లేదు -బిఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్**

**సూర్య గంభీరావుపేట**

మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ ను విమర్శిస్తే సహించేది లేదని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం రోజున కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడానికి ఖండించారు. గంభీరావుపేట మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కేటీఆర్ మాటలను వక్రీకరిస్తూ దిష్టిబొమ్మలను దహనం చేయడం బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కేటీఆర్ పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశం గర్వించే విధంగా



అభివృద్ధి చేస్తే విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక నే విమర్శలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దాడులు చేస్తే మేము కూడా తిరగబడతామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయకపోగా రైతుల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ పార్టీ వెకిలి చేష్టలు చేస్తుందన్నారు. కల్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఏమైంది. పెన్షన్ పెంచుతామని చెప్పి, 9నెలలు గడుస్తున్నా హామీలు తప్ప అమలు కాలేదన్నారు.ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదు. గృహలక్ష్మి, గృహజ్యోతి కొందరికే ఇచ్చి దరఖాస్తుల పేరుతో కార్యాలయ చుట్టూ ప్రజలను తింపుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల్లారా మరోసారి కేటీఆర్ పైన గాని బిఆర్ఎస్ నాయకుల పైన గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు నాయకులు కోమిరిశెట్టి లక్ష్మణ్ గోగు లింగం యాదవ్ ఎగదండి స్వామి ముచ్చర్ల మల్లేశం యాదవ్ గడ్డి హరీష్ వహిద్ కమ్మరి రాజారామ్,కొత్తింటి హన్మంత్ రెడ్డి శేఖర్ గౌడ్ అబిలాష్ వెంకట్రాజం మిను ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## దోస్తులంటే ఇలా ఉండాలి

**- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ స్నేహితుడికి ఆర్థిక సహాయం**

**-స్నేహితుడి వైద్యం కోసం రూ. 36,500 రూపాయలు అందజేత**

**సూర్య గంభీరావుపేట**

స్నేహితులు అంటే కలిసి సరదాగా తిరగడమే కాదు.. ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకోవడమూ అని నిరూపించారు . గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన 2012-13 పదో తరగతి మిత్ర బృందం. గ్రామానికి చెందిన కందుకూల నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో, హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.పేద కుటుంబం కావడం.. తమ మిత్రుడికి కష్టం వచ్చిందని తెలియగానే అతని కోసం ఏదైనా చేయాలనుకున్నారు.వారి పదో తరగతి(2012-13) మిత్ర బృందం కలిసి వారి వాట్సప్ గ్రూప్లో సహాయం కోసం మెసేజ్ పెట్టారు. తలో కొంత ఎవరికి తోచిన విధంగా వారు డబ్బులు జమ చేశారు. జమ చేసిన రూ 36,500 వేలు హైదరాబాద్ లో నవీన్ తల్లికి అందజేశారు.

## విద్యార్థులు అందరు దేశ రక్షణకై పాటుపడాలి

**- టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్**

**సూర్య బోయినపల్లి**



నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష మనమందరం దేశానికి, ధర్మానికి రక్ష అంటూ జెడ్పిహెచ్ఎస్ మల్లాపూర్ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రామారావు మాట్లాడుతూ సోదరాభావానికి నిలువెత్తు నిదర్శనం రాఖీ పండుగ అని, భారతీయ సంస్కృతి, సంప్రదాయల్లో రాఖీ గొప్ప ఆచారామని, అన్ని బంధాలలో అన్నచెల్లెళ్ళ అనుబంధం గొప్పదని ప్రజల మధ్య సోదరాభావం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిపియూఎస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు ఏం శ్రీనివాస్, షరీఫోద్దీన్, విజయ, చంద్రం, మంగ, కుమారస్వామి, రవళి పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణమునకు సమావేశం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మ ఆలయం పునర్నిర్మాణానికి గ్రామ పెద్దలు, కుల సంఘ నాయకులు సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో ఆలయం పునర్నిర్మాణానికి గ్రామంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని సహకారం అందించాలని తెలిపారు. 24 -8 -2024 రోజున విగ్రహాల జీర్ణోద్ధరణ మహోత్సవం, 2-9- 2024 రోజున ఆలయ నిర్మాణానికి భూమి పూజ వేద పండితులు సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామ ప్రజలను కోరుచున్నారు.

## కోల్ కతా ఘటనపై వైద్య లోకం కన్నెర్ర..!

**-ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిపివేత**

**- డాక్టర్ సుష్మ**

**సూర్య గంభీరావుపేట**



కోల్ కతాలో జరిగిన అమానవీయ ఘటనను వైద్య లోకం తీవ్రంగా ఖండించింది. గంభీరావుపేట మండ లంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గంటసేపు వైద్యసేవలను నిలిపివేశారు. తెలంగాణ డాక్టర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు గంటసేపు ప్లకార్డుతో నిరసన వ్యక్తం చేశామని డాక్టర్ సుష్మ పేర్కొన్నారు.కోల్ కతా లో పీజీ విద్యార్థినిపై అమానుషంగా దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించా లని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మహిళా వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- పలు కుల సంఘ భవనాలకు భూమి పూజ**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో 34 కుల సంఘ భవనాలకు నిర్మాణనికి ఎస్డిఎఫ్ నిధులను మంజూరు కాగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవితో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో మీ సేవకుడిగా ఉంటా అని మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.సంక్షేమ,అభివృద్ధి రెండు కొన సాగిస్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణంలో దేవాలయ అబివృద్దితో పాటు అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా మారుస్తానని, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ విస్తరణ చేపడతామని అన్నారు.ఇప్పటికే బడ్జెట్లో 50 కోట్ల నిధులను కేటాయించామని, అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జిల నిర్మాణం చేపడతామన్నారు.మరోసారి ముఖ్యమంత్రి అధ్యక్షతన విటీడీఏ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.మహిళ సంఘంలో సభ్యులు అయి ఉంటే చిరు వ్యాపారం చేసే వారికి బ్యాంక్ ద్వారా రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. నియోజకవర్గ సమస్యల పరిష్కార ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య తంగళ్లపల్లి**



టెక్స్ టైల్ పార్క్,ఇందిరమ్మ కాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ,డైనింగ్ హాల్ నుపరిశీలించారు.విద్యాలయంలో ఎందరు విద్యార్థులు చదువుతున్నారని అడగగా, 248 మంది విద్యార్థులు ఉన్నారని,35 మంది టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారని ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు.అనంతరం మెనూను పరిశీలించి, కిచెన్ లో సిద్ధం చేస్తున్న అన్నం, కూర ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు.తరగతి గదుల్లోకి వెళ్లి ఫ్యాన్లు,విద్యుత్ దీపాల పనితీరును పరిశీలించారు. పలువురు విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు.వారికి పలు ప్రశ్నలు వేసి,సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా సిద్ధం చేయాలని,ఇంగ్లీష్,మ్యాథ్స్ ఇతర సబ్జెక్టుల్లో రాణించేలా తర్ఫీదు ఇవ్వాలని ఆదేశించారు. విద్యాలయం ఆవరణలో టాయిలెట్స్, నల్లాలు, సీపేజ్ సమస్యలను ప్రిన్సిపాల్ వివరించారు.కలెక్టర్ వెంట డీఈఓ రమేష్ కుమార్,ప్రిన్సిపాల్ పద్మ,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు రక్షా బంధన్ వేడుకలు

**- శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఆధ్వర్యంలో నిర్వహణ**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా విద్యార్ధిని, విద్యార్థులకు రక్షా బంధన్ యొక్క ప్రాముఖ్యతను వివరించి పట్టణం లోని వివిధ కూడళ్లలో విద్యార్తుల చేత రాఖీలు కట్టించడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు ప్రయాణిస్తున్నారని, ఆ బస్సుల్లో జరిగిన సన్నివేశాలను సోషల్ మీడియాలో వచ్చిన వాటిని దృష్టిలో పెట్టుకుని మాజీ మంత్రి కేటీఆర్ మహిళలను సేకరించి మహిళలను చులకన చేసి మాట్లాడాలని ఆరోపించారు.మాజీ మంత్రి కేటీఆర్ మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు.ట్విట్టర్ వేదికగా క్షమాపణ కోరిన మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఇంటింటా ఇన్నోవేటర్ అవార్డ్

**09 సూర్య కొత్తపల్లి**

విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమని తద్వారా పోటీతత్వాన్ని పెంపొందించవచ్చని...సామాజిక అవగాహన కల్పించ వచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులను ఐ.టి, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ పామెల సత్పతి, ఇతర అధికారుల నుండి ప్రశంసలతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి



ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం పెంపుదలకై అనేక పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అనేక ప్రోత్సహకాలను అందజేస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో చాలా జయప్రదం అవుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన యస్. సాయిశిక్, వై. సాయి సౌభిత్, 7వ తరగతి చాలా అద్భుతమైన ఆలోచనతో గ్రాస్ కటింగ్ మెషిన్ నమూనాను తయారు చేసి అత్యుత్తమ ప్రదర్శనను ఇచ్చి ప్రశంసా పత్రాలను సాధించారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన సైన్స్ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పలు పోటీలలో ఘనవిజయాలే లక్ష్యంగా ఉత్సహాపరుస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నిర్వహింపబడిన ఇంటింటా ఇన్నోవేషన్లోని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో విద్యార్థులు



చాలా విశిష్టంగా సమాచారాన్ని అందించి ప్రశంసాపత్రాలను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ నెల 15వ ఆగష్టున స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రదర్శనను తిలకించిన అనంతరం హర్షం వ్యక్తం చేస్తూ ఇరువురికి ప్రశంసా పత్రాలను అందజేసారు. విద్యార్థులను సన్మానించిన మంత్రి, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. మరియు భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలతో ముందంజలో నిలచి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న మంచిర్యాల జిల్లా జడ్జి శ్రీనివాసులు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంచిర్యాల జిల్లా జడ్జి శ్రీనివాసులు కుటుంబం సమేతంగా శనివారం స్వామివారిని దర్శించుకున్నారు అలాగే ఎస్సీ ఎస్టీ కమిషనర్ నెంబర్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు ఆలయ అధికారులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా జరిగిన తిరుకళ్యాణమహోత్సవం

**సూర్య తిమ్మాపూర్ 06**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని స్వయం భూ శ్రీశ్రీశ్రీ తాపాల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజున తిరుకళ్యాణ మహోత్సవం వైభవంగా ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి కల్యాణన్ని నిర్వహించారు. భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఇనునుకొండ నాగేశ్వర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి,ఉపాధ్యక్షులు గుంటుకు కనకయ్య, మడుపు అనంతరెడ్డి, గూడ కమలాకర్, గాదే వెంకటపతి, అడిచర్ల తిరుపతి, కార్యదర్శులు కేతిరెడ్డి అంజిరెడ్డి, అడుచర్ల సత్యనారాయణ, కన్నం ఎల్లయ్య కార్యవర్గ సభ్యులు మడుపు శ్రీనివాస్ రెడ్డి,పెండ్యాల రామకృష్ణారెడ్డి, ఈగ మార్కండేయ, నేదునూరి మల్లయ్య ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురవుతున్న బ్రాహ్మణ కుంట శిఖం

## - కబ్జాదారులకు అండగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు -శిఖం భూమిని కాపాదాలని తహసీల్దార్ కు వినతి

**సూర్య, చొప్పదండి**

బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కొందరు కబ్జా కోరులు కబ్జాలకు పాల్పడుతున్నారని శిఖం భూమిని కాపాడాలని ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్ వినతి పత్రం ఇచ్చారు. బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలని గతంలోనే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మున్సిపల్, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమి పక్కనే పట్టా భూమి సర్వే నెంబర్:301 ని చూపిస్తూ చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ :300 లలో ప్లాట్స్ చేసి విక్రాయిస్తున్నారని వినతి పత్రం లో పేర్కొన్నారు. అప్పటి తహసీల్దార్, ఆర్ ఐ కబ్జాదారులతో కుమ్మకు అయి తప్పుడు నివేదికలు ఇచ్చారాని ఆరోపించారు. చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ 300 లో పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయించాలని, శిఖం



భూమి పక్కనే ఉన్న పట్టభూమి సర్వే నెంబర్ :301 లో పూర్తి విస్తీర్ణం తీయాలని వారు అమ్ముకోగా ఎంత భూమి మిగిలి ఉన్నదో బయట పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రస్తుత స్థానికి తహసీల్దార్ రీసర్వే నిర్వహించి చెరువు శిఖం భూమిని కబ్జాదరులా నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. భూముల ధరలు పెరగడంతో భూమాపియా కబ్జాదారులు చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. చెరువులో ఉన్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలో రాజి పడకుండా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కుంట శిఖం చెరువుకు హద్దులు నిర్ణయించినాకే మున్సిపాలిటీ నుండి నిర్మాణం అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు కబ్జాదారులకు కాపలాదారులుగా రెవిన్యూ, ఇగిగేషన్ , మున్సిపాలిటీ అధికారులు ఉంటున్నారని ఆరోపించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ రే పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయంచండి అని చెప్పిన ఎందుకు పెడచేవినా పెడుతున్నారని ప్రశ్నించారు. ఏఐఎఫ్బి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామజిక సంఘాలతో మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ కూడా రూపొందిస్తామని ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తెలిపారు. బ్రాహ్మణ కుంట చెరువుకు హద్దులు నిర్ణయించకుండా మున్సిపల్ కమిషనర్ నిర్మాణ అనుమతులు ఇస్తే కమిషనర్ పై ఆందోళన పోరాటలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్, కె. బద్రినేత పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులతో విద్యార్థుల తంటాలు ?

## - అనాసక్తి చూపుతున్న కొంత మంది విద్యార్థులు ?

**సూర్య ఎండపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమగ్ర శిక్షా అభియాన్ పథకం ద్వారా ఏకరూప దుస్తులను విద్యార్థులకు మంజూరు చేస్తుంది, ఈ దుస్తులను మహిళా సంఘాల ద్వారా పాఠశాల ప్రారంభానికి ముందు విద్యార్థుల నుండి కొలతలు తీసుకొని యూనిఫాం కుట్టించాల్సి ఉన్న సరైన కొలతలు తీసుకోక ఏకరూప దుస్తుల కొలతల కుట్టు పనిలో తప్పిదాలతో పిల్లలు ధరించేటప్పుడు పొట్టిగా పొడవుగా ఆకారానికి కావలసిన విధంగా లేక పోవడంతో విద్యార్థులు వాటిని ధరించడానికి అనాసక్తి చూపుతున్నారు. పాఠశాల మొదట్లో విద్యార్థుల ఆకారాన్ని సైజును బట్టి కొలతలు తీసుకుని మహిళా సంఘాలతో గంపగుత్తగా



కుట్టించడం తో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలనే ఉద్దేశంతో అదరా బాదరాగా కుట్టడంతో కొలతల్లో తేడాలు వస్తున్నాయని విద్యార్థులకు దుస్తులు సరిపోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ దుస్తులు కొంత మంది విద్యార్థులకు సరిపోక పాఠశాలలకు సాధారణ దుస్తుల్లో వస్తుండడం తో పాఠశాల లో విద్యార్థుల మధ్య సమానత్వ భావన లోపిస్తుంది. ప్రభుత్వం హడావిడిగా ఏక రూప దుస్తులను అందించకుండా సరైన కొలతలతో అందించాలని, లేదంటే విద్యార్థుల అభిరుచి మేరకు అవసరమైన బట్టలు తల్లిదండ్రులకు అందించి వారి ఇష్టానుసారం దర్జీల వద్ద కుట్టించడానికి అనుమతించేలా నిబంధనలు సవరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల మంజూరుకు కృషి చేస్తా

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జర్నలిస్టుల ఇండ్ల మంజూరుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యని స్వయంగా తీసుకెళ్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జర్నలిస్టులు ఇళ్ల స్థలాల సాధన ఉద్యమ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రం లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన జర్నలిస్టుల నిరవధిక నిరసన దీక్ష కు శనివారం స్థానిక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో కలిసి హాజరై సంఘీభావం తెలిపారు. 15 రోజుల నిరసన దీక్ష ను నిమ్మ రసం తాగించి విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జర్నలిస్టులది న్యాయమైన కోరిక అని, జర్నలిస్టులు బీద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి జర్నలిస్టుల ఇండ్ల సమస్య తీసుకెళ్తానని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది అని,నిరసన దీక్ష విరమించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు అన్ని విధాలుగా అండగా ఉంటాం అని, ముఖ్యమంత్రి కూడా నియోజకవర్గ అభివృద్ధి కి అండగా ఉంటాం అని మాట ఇచ్చారన్నారు. ఎస్సారెస్పీ భూమి నా పరిదికి దాటి సీసీఎల్ఏ కు సంబంధించి ఉంది. కాబట్టి పూర్తి స్థాయిలో హామీ ఇవ్వలేదన్నారు..జర్నలిస్టుల కోటాలో ఇళ్ళ విషయం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉంది. ఇండ్ల మంజూరుకు మనస్ఫూర్తిగా తప్పకుండా కృషి చేస్తా అన్నారు.



# ఎన్.సి.సి దేశ సేవకు అవకాశం కల్పిస్తుంది

**సూర్య, హుజురాబాద్ రూరల్**



దేశ సేవకు ఎన్.సి.సి గొప్ప అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తుందని, ఎన్.సి.సి తో విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శంకర్ అన్నారు. శనివారం కళాశాలలో ఎన్.సి.సి శిక్షణా శిబిరము ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుతున్న చదువును అశ్రద్ధ చేయవద్దన్నారు. ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ మొదలగునవి విద్యార్థి యొక్క జీవితానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎన్.సి.సి లో నేర్చుకున్న వాటిని సాధన చేయాలని అన్నారు. విద్యార్థికి శారీరక వ్యాయామం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు తమకు వచ్చే ఎటువంటి అవకాశాలను జారవిడుచుకోవద్దని సూచించారు. ఇటువంటి శిక్షణ శిబిరాలకు తప్పనిసరిగా హాజరుకావాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం కమాండింగ్ ఆఫీసర్ డానియల్ లాట్ జెం మాట్లాడుతూ గత పది రోజులుగా విద్యార్థులకు ఫైరింగ్, హెల్త్ అండ్ హైజిన్, అగ్ని ప్రమాదాల నివారణకు ట్రైనింగ్, గుండెపోటు వచ్చినప్పుడు ప్రాథమిక చికిత్స చేసే సిపిఆర్ విధానం, ఎన్.సి.సి డ్రిల్స్, యామినేషన్ అసెంబ్లీ శిక్షణ ఇచ్చామని అన్నారు. ఎన్.సి.సి కేడెట్స్ దేశానికి సేవ చేయాలని, తమ చుట్టూ ఉన్న ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహాయం చేయాలని అన్నారు. ముఖ్యముగా ప్రమాదకరమైన వరదలు, అగ్ని ప్రమాదాలు, ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు ఎన్.సి.సి విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన శారీరక వ్యాయామాలను ప్రాక్టీస్ చేపించామని అన్నారు. దాదాపు 600 మంది క్యాడేట్స్ వివిధ కళాశాలలో నుండి పాల్గొన్నారని, సాయంత్రం సమయాల్లో కేడెట్ లకు దేశభక్తి చలన చిత్రములు ప్రదర్శించామని, యోగా సాధన చేయించామన్నారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ డాక్టర్ కె. రవీంద్రబాబు శిబిరం మనకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ఎన్.సి.సి అధికారలు శ్రీలత, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్, మంగమ్మలు తదితరులు పాల్గొన్నారు. ఎన్.సి.సి విద్యార్థులు సభ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు అందరిని అలరించాయి. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్ ను సత్కరించారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా, పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యములో టవర్ సర్కిల్ వద్ద వేడుకలు నిర్వహించచరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర ప్రథమ నగర మేయర్ సునీల్ రావు,అంతర్జాతీయ ఫోటోగ్రఫి అవార్డు గ్రహీత,తెలంగాణ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారులు కేదార్ రెడ్డిచే కేక్ కటింగ్ చేసి పండ్లు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు సిరి రవి, క్యాషియర్ గొంటీ లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ ఫోకస్ శ్రీను,పట్టణ అధ్యక్షుడు కొప్పుల కనకారావు ప్రధాన కార్యదర్శి నాగిషెట్టి రమేష్, క్యాషియర్ నైస్ రఫీ, వేణు, పి ఆర్ ఓ మాటూరి రంజిత్, భూమన్న పటేల్ ,గాలిపెల్లి స్రవంతి, సురేష్ ,అశోక్ ,రావి సురేష్ నాగరాజు ఫైన్ అశోక్ మహేందర్, శ్రీకాంత్ , శ్రీహరి, గంగుల శ్రవణ్, ఫహీం ,మహేందర్,తదితర 60 మంది ఫోటో ,వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## రాఖీ పండుగకు పిల్లల్ని ఇంటికి పంపడం లేదని తల్లిదండ్రుల ధర్నా.

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల (బాలుర) ముందు 63 వ జాతీయ రహదారి పై విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాఖీ పండుగకి విద్యార్థులను ఇంటికి పంపించడం లేదని ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ... ఒక్క రోజు వర్షం పడితే మాత్రం 4 రోజులు సెలవులు ఇచ్చి ఇంటికి తీసుకెళ్లండి అంటూ ఫోన్లు చేసే ప్రిన్సిపాల్ సంవత్సరానికి ఒక్క సారి వచ్చే రాకీ పండుగకి మాత్రం పంపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ జుబెర్ ను వివరణ కోరగా పై అధికారులు పంపించవద్దు అని అంటున్నారని, రాఖీ పండుగకు సెలవు లేదని అంటున్నారని చెప్పుకొచ్చారు. రోడ్డుపై విద్యార్థుల తల్లిదండ్రులు బైటయించడంతో రహదారి పై కాసేపు రాకపోకలు నిలిచిపోయాయి.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా గౌతమ్ రెడ్డి

**సూర్య ,రాయికల్**



రాయికల్ మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి భాద్యతలు స్వీకరించారు. గతం లో మండల ప్రత్యేక అధికారిగా పనిచేసిన డి ఆర్ డి ఓ సంపత్ రావు బదిలీ కావడంతో,వారి స్థానములో మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ కలెక్టర్ గౌతమ్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిరంజీవి ఆయనకు పూల మొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,మండల పరిషత్ అధికారిని సుష్మ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భూ ఆదివారహ స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య కమాన్‌పూర్**



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి ఆలయంలో శ్రీ భూ ఆదివార స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా శనివారం జరిగింది. గత రెండు రోజులుగా స్వామివారి జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ భూ ఆదివారహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితులు కనుకుంట్ల వరప్రసాద్ శ్రీనివాసాచార్యులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నిత్యాభిషేకం గోపూజ తీర్థ ప్రసాద గోష్టి అలాగే నిత్య పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిత్య హోమం పూర్ణాహుతి తదితర వాటిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం నుండే భక్తులు ఆదివార స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కళ్ళారా తిలకించారు. అలాగే భక్తులు స్వామివారి వద్ద పూజలు నిర్వహించి అభిషేకం చేసారు. అలాగే ఈ వేడుకలు ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మా దాసు రవీందర్ సుజాత దంపతుల ఆధ్వర్యంలో రెండోరోజు భక్తులకు అన్న దానం నిర్వహించారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహిళల పట్ల అనుచితంగా మాట్లాడిన కేటీఆర్ తీరును నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఉచిత బస్సులో మహిళలు బ్రేక్ డాన్సులు చేస్తున్నారని అవహేళన చేస్తూ మాట్లాడిన మాటల్ని తప్పుపడుతూ సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. మహిళ లోకానికి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని లేకుంటే సిరిసిల్లలో తిరగకుండా చేస్తామని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురా లు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూపలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడుపు శ్రీదేవి,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,వైద్య శివప్రసాద్,సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛందంగా బంద్ పాటించిన వర్తక వ్యాపారులు

**సూర్య బోయినపల్లి**




బంగ్లాదేశ్ లో హిందువులపై , దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం బోయిన్పల్లి మండల కేంద్రంలో హిందువుల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించరు. బందుకు వార్తక వ్యాపార కిరణం దుకాణదారులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేశారు. కార్యక్రమంలో గుడి రవీందర్ రెడ్డి, ఉదారి నర్సింహా చారి, మెరుపుల గంగాధర్,గంగిపెల్లి స్వామి కుమార్, రాజురి కిరణ్,రెడ్డవేణి రాజు,సవనపెల్లి అనిల్,రేగురి సంతోష్,తుమ్మన పెల్లి కిరణ్,పాల్గొన్నరు.

## హిందు సంఘాల ఐక్య వేదిక బంద్ విజయవంతం

**సూర్య-గోదావరిఖని**



బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలు అయిన హిందువులపై మత మౌఢ్యంతో దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాడులకు పాల్పడుతున్న అల్లరి మూకలను కఠినంగా అణచి వేయాలని, అమాయక హిందువులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించేలా ప్రపంచ దేశాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఐక్య వేదిక నాయకులు, కార్యకర్తలు రామగుండం, ఎన్‌టీపీసీ, యైటింక్లయిన్ కాలనీ, గోదావరిఖని పట్టణంలోని నీకే వ్యాపారకూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. అన్ని వర్గాల వ్యాపారస్తులు, కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో, ర్యాలీలో పాల్గొన్నారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్ రాజస్థాన్ భవన్ నుంచి లక్ష్మీ నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, హిందువాహిణి, పలు కుల సంఘాలు, వివిధ రాజకీయపక్షాల బాధ్యులు కోట రవీందర్, మహంకాళి స్వామి, సోమవారపు లావణ్య అరుణ్ కుమార్, కందుల సంధ్యారాణి, మేరుగు హన్మంతు, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, తిరుపతి, సంపత్, బెందె నాగభూషణం గౌడ్, రాజు, ఐలయ్య, బందారి రాయమల్లు, శ్రీధర్, కిశోర్, రాజేష్ శర్మ, ప్రశాంత్, మానస్, సునీల్, లాలా శర్మ, మేరుగు గట్టయ్య, కనకరాజు, టింకు, వీరేశం, గోకుల్ యూత్ అధ్యక్షులు గౌళికార్ రాము, లక్ష్మీయూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన బొంతుపల్లి పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జానపట్ల అనిత బదిలీపై వెళ్లగా గ్రామ ప్రజలు శనివారం సన్మానించారు. మండలం లోని బొంతుపల్లి పంచాయతీ కార్యదర్శి మానకొండూర్ మండలం శ్రీనివాస నగర్ కు బదిలీ కాగా, బొంతుపల్లి మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 2021నుండి 2024 ఆగస్టు 2 వరకు గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సమయంలో అనిత గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారని, ముఖ్యంగా 2018 ఆగస్టు నుండి 2021 ఆగస్టు వరకు గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి, అక్రమాలు వెలికి తీయడంలో పూర్తి స్థాయి సహాయ, సహాకారాలు అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ జెపిఎస్ గా విధులు నిర్వహించడం ఇక్కడే మొదటి సారని, ఉద్యోగ విషయంలో ఎంతో అనుభవం వచ్చిందని, ఎక్కడికి వెళ్ళినా వ్యక్తి గతంగా బొంతుపల్లిని మరచి పోలేనని అన్నారు. ఇక్కడ పనిచేసిన సమయంలో తనకు సహాకరించిన గ్రామ ప్రజలకు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బందికి పేరు పేరున కృతజ్ఞతలు అని అన్నారు. అలాగే నూతన పంచాయతి కార్యదర్శి కే. రజిత ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్, బావు నాగయ్య, గుర్రాల వెంకట్ కుమార్, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్‌కు పలువురి నివాళి

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిజెపి నాయకుడు పల్లె శ్రీనివాస్ గౌడ్ కు శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, అసెంబ్లీ కన్వీ నర్ మాడ గౌతం రెడ్డి, కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి తుర్పాటి రాజు, జీడి మల్లేష్, తిరుపతి రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, బొరగాల సారయ్య, హృత్విక్, పదారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సంపదకు మారుపేరు భారత దేశం

## బాల బ్రహ్మానంద సరస్వతి

సూర్య కమాన్‌పూర్

ప్రపంచ దేశాల్లో ఆధ్యాత్మి మారుపేరు భారతదేశ మాత్రమే అని శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి మహాస్వామి శరణ్య పీఠాధిపతి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం అన్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివారహా స్వామి ఆలయంలో జరుగుతున్న జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన ఆధ్యాత్మిక ప్రవచనాలను స్వామివారి వద్ద పలకడం జరిగింది. కొట్లాది సంవత్సరాలుగా ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మిక సంపదను అందిస్తు న్నటువంటి దేశం మన భారతదేశం ఆధ్యాత్మిక సంపదకు మూలాధారాలు దేవాలయాలు మన గ్రంథాలు, గ్రంథాలు అనగా భగవద్గీత రామా యణం భాగవతం వేదాలు అదేవిధంగా ఈ



మూడు మన భారతదేశం యొక్క ఆధ్యాత్మిక సంపద ఈ మూడు రక్షింపబడినప్పుడే భారతదేశం రక్షింపబడుతుంది అందులో భాగంగా దేవాల యాలు రక్షింపబడాలి అంటే దేవాలయ అని ఒక విశిష్టత భక్తులకు తెలియపరచాలి అన్నటువంటి ఉద్దేశంతో అదే విధంగా మన వేదాల్లో ఉండేటు వంటి రాష్ట్రవ్యాప్తంగా ప్రవచనాలు చేయడం శ్రీ వారు చూడటం అందుకుగాను దేవదాయ శాఖ వారి యొక్క ప్రోత్సాహంతో నాద రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో ప్రవచనాలు భాగంగా శనివారం కమాన్‌పూర్ ఆది వరాహ స్వామి వారి యొక్క దేవస్థానంలో ప్రవచనాలు చేయడం జరిగింది. అందులో భాగంగా మన ఆది వరాహ స్వామి వారి యొక్క అవతార వైభవాన్ని ఆ తత్వాన్ని ఆవి ష్కరించడం జరిగింది. అందువుగాను సదరు ఏర్పాట్లు వచ్చినటువంటి మన కార్యవాప ాణాధికారి కాంత రెడ్డి అదే మాదిరిగా అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ దేవాదాయ ఇన్స్పెక్టర్ సుజాత ఈవో శంకర్ ప్రముఖ పారిశ్రామికవేత్త మాదాసు రవీందర్ రావడం చాలా ఆనందదాయకం అని అన్నారు.

## ఇందిరా మహిళా శక్తి శిక్షణ కార్యక్రమం

సూర్య, వీణవంక



వీణవంక మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు పాడి పశువుల ఎంపిక, యాజమాన్య పద్ధ తులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాల ఉత్పత్తికి సంబంధించి మహిళా శక్తిలో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్ర్మం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మేలురకం జాతి పశువుల ఎంపిక, జాగ్రత్తలు, పశువుల ఆరోగ్య పరిరక్షణ, వాటి పోషణ, అధిక పాల ఉత్పత్తి ఎలా నిర్వహించాలనే విషయాలపై హాజరైన లబ్ధిదా రులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కొమురయ్య, ఏపీవో స్వామి, మండల సమైక్య ఉపాధ్యక్షులు సుజాత, సీసీ లు ఆనంద్, తిరుపతి, శ్రీకాంత్, పద్మ, అన్ని గ్రామాల వివోఏ లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐకాన్ అవార్డు అందుకున్న వేములవాడ ద్రోణాచారి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



తెలంగాణ థియోటర్,మీడియా రెపర్టరీ, తెలంగాణ భాష, సంస్కృతిక శాఖ సంయుక్తంగా ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి తెలంగాణ ఐకాన్ పేరిట ఇచ్చే అవార్డులో భాగంగా 2024 సంవత్సరానికి గాను సామాజిక సేవ విభాగంలో కరీంనగర్‌కు చెందిన రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అఫిషియల్స్, ప్రొఫెషనర్స్ అసోసియేషన్ ఫౌండర్, రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన అవార్డుల ప్రధానో త్సవంలో తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, రాష్ట్ర పారిశ్రా మిక సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేతులమీదుగా పురస్కారం అందు కున్నారు. తెలంగాణ ఐకాన్ అవార్డు అందుకున్న ద్రోణాచారిని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మదన్మోహనాచారి తదితరులు అభినం దించారు.

## ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

సూర్య ఎండపల్లి

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను బిజెపి మండల అధ్యక్షుడు రావు హనుమంతరావు, తాజా మాజీ సర్పంచ్ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలకు రక్షాబంధన్‌లు అందించి రాఖీలు కట్టించి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్, మంచికట్ల రవి, మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం,జిల్లా బిజెవైమ్ నాయకులు ఈర్ల నవీన్, మండల నాయకులు, భూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



### ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

సూర్య-కోరుట్ల



కోరుట్ల ప్రభుత్వాసుపత్రిని శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సందర్శిం చారు. ఓ.పి. సేవలు, ఐపీ సేవలు , ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి ని పరిశీలించారు. ఆసుపత్రిలో స్టాక్ పొజిషన్, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ , చికెన్ గునియా, ప్రసూతి సేవలను, పేషంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పిం చాలని సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు, ఆహారము అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. ప్రస్తుత గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు. పాముకాటు , కుక్క కాటు మందులు ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు, అలాగే జిల్లాలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ లో పాముకాటు, కుక్క కాటు మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఏంహెచ్‌ఓని అదేశించారు.

### ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు

## రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి

-విజిఆర్ నారగోని

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ అసోసియేషన్ హాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయ సమన్యాయం చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజిఆర్ నారగోని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని అత్యధిక శాతం ఉన్న మనం తక్కువ స్థాయిలో ఉన్న ఫార్వర్డ్ కాస్ట్ లపై ఆధారపడి పనిచేస్తున్నామని దీనిని గుర్తించి దీనిని అధిగమించాలంటే తక్షణమే రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు అడుగు వేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అత్యధిక శాతం ఉన్న మనం వేరే వారిపై ఆధారపడకుండా మనమే సొంతంగా నిలబడేందుకు గ్రామ గ్రామానికి వెళ్లి మన ఐక్యతను చాటడం కోసం త్వరలో బస్సు యాత్రను చేపట్టనున్నట్లు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గానికి సంబంధించిన వారు దీనిని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ వర్గాలను పూర్తిస్థాయిలో ఫార్వర్డ్ వర్గాలు మనల్ని రాజ్యాధికారం కోసం వాడుకుని వదిలేస్తున్నాయని దీనిని గుర్తించినప్పుడే మనం నిజమైన రాజ్యాధికారం సాధించగలమని ఆ దిశగా ప్రయత్నం చేయడం కోసం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం న్యాయవాది కనకం వంశీ కిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వినింగ్ కమిటీని ప్రకటించారు జిల్లా కన్వీనర్లుగా శాతరాజు ప్రదీప్ రాజు కుమార్, కొండ్ర లక్ష్మణ్ నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ కన్వీనర్ కె ఏ పాల్, కనుకయ్య, ఎస్సీ ఎస్టీ సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు తడగొండ సత్యరాజ్ వర్మ, అంబేద్కర్ సంఘం నాయకులు మేడి మహేష్, ఎస్సీ ఎస్టీ మాజీ అట్రాసిటీ కమిటీ సభ్యులు తడగొండ నర్సింగ్ బాబు, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెమ్ సారం తిరుపతి నాయకులు వెంకట మల్లయ్య, హనుమంతు, ఎండి సర్వర్, సుంకె సంపత్, జీఎస్ ఆనంద్, నేరెళ్ళ రవీందర్,న్యాయవాది ఆతికం రాజశేఖర్ గౌడ్, ముల్కల ప్రవీణ్, నరేష్, శ్రావణ్ కుమార్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జెండా మారిన.... కరువైన ప్రజా పాలన

-అసంపూర్తిగా రుణమాఫీ

-సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

సూర్య, హుజురాబాద్



రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని, జెండా రంగులు మారాయి తప్ప ప్రజా పాలన కరువైం దని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆలోచనలు లేకుండా హామీలు ఇచ్చిందని, గడిచిన తొమ్మిది నెలలుగా హామీల అమలుకు సరైన కార్యాచరణ చేపట్టలేదని ఆయన అన్నారు. ఎన్నికల హామీలకు, ప్రభుత్వానికి సిపిఐ పార్టీ తరఫున పలు సూచనలు చేస్తున్నామని, వాటన్నిటిని పాటించా లని అన్నారు. ఎన్నికల హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చే వరకు ప్రజల తరఫున సిపిఐ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుందని, అమలు మాత్రం ఆ స్థాయిలో జరగలేదన్నారు. చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా ఈనెల 31 లోపు 2 లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కెనాల్ పై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు ఇంకా దుక్కులు దున్నలేదని, నీళ్లు లేక చాలా మంది రైతులు ఇబ్బంది ఎదుర్కొం టున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి క్రాప్ హాలిడేను ప్రకటిస్తూ ఎకరా నికి 50,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఏవైతే అమలు చేసిందో ఈ ప్రభుత్వం కూడా వాటినే అనుసరిస్తుందని, కొత్తగా చేసిందేమీ లేదని అన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా పార్టీల జెండాలు తప్పా వేరే ఏమి లేదన్నారు. హుజురాబాద్ లో గత ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రస్తుతం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా ఉంటున్నాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు కొంత మంది కౌన్సిలర్లు వేలల్లో రూపాయలు వసూలు చేశారని ఆరోపిం చారు. సెప్టెంబర్ 15 లోపు ఈ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పేదలతో వెళ్లి ఆ ఇళ్లను ఆక్రమించుకుంటామని అన్నారు.

**20న హుజురాబాద్ లో జిల్లా కౌన్సిల్ సమావేశం.....**

ఈనెల 20వ తేదీ మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యాదర్శి కూనమనేని సాంబశివరావు హాజరుకానున్నారని, అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో వివిధ పార్టీల నుంచి సిపిఐ పార్టీలోకి చేరికలు ఉంటాయని, పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, మండల కార్యదర్శి గోవిందు, రవి, నాయకులు చాంద్ పాషా, రాజు, రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, నాయకులు రాము యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్, కృష్ణ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-నూతన ఎస్.ఐ చంద్ర కుమార్

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నూతన ఎస్.ఐ పెట్టేం చంద్రకుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగిరి మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో గంజాయి గుట్కాలు ఇతర నిషేధిత వస్తువులు అమ్మ రాదని ఆయన అన్నారు యువకులు చెడు మార్గంలో ప్రయాణించవద్దని కోరారు. గంజాయి, గుట్కా లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యువతను ఆయన కోరారు. గంజాయి అమ్మే వారిపై నిఘా ఉంటుందని, ఎవరికైనా అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసుకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. పబ్లిక్ స్థలాలలో రోడ్లపై మద్యం సేవించరాదని కోరారు. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ లు పెట్టవద్దని, అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు అన్నారు. కళాశాలలో విద్యార్థినీల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించడము, ర్యాగింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే తక్షణమే పోలీసుకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# దాడులు,దాదాగిరి కాదు - అభివృద్ధి,సంక్షేమం ప్రధానం

## - జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్

**సూర్య,రాయికల్**

దాడులు,దాదాగిరి కాదు అభివృద్ధి,సంక్షేమం ప్రధానం అని,కేసీఆర్ పాలనను సీఎం రేవంత్ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ ఆఫీసు మీద కాంగ్రెస్ కార్యకర్తల దాడిని ఖండిస్తూ రాయికల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకులతో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ ఆఫీసు మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు ఈ దాడికి తెగపడడం విచారకరం అని,రాష్ట్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికే రక్షణ లేకుంటే,సాధారణ ప్రజల సంగతి ఏంటో అర్థం అవుతుందన్నారు.రాష్ట్రంలో హత్యలు,అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం



పట్టనట్లు వ్యవహరిస్తుందని,ప్రతిపక్షం పై దాడులు చేస్తూ,అధికార పక్షంకు అండగా నిలవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని ఆమె అన్నారు.రేవంత్ రెడ్డి కేవలం కాంగ్రెస్ పార్టీకి సీఎం కాదు,తెలంగాణ రాష్ట్రానికి అని గుర్తుంచుకోవాలన్నారు.రైతులకు రుణమాఫీ సక్రమంగా చేయలేక,దాన్ని దృష్టి మళ్లించడానికి దాడులను మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని,తెలంగాణ ఉద్యమంలో ప్రజల కొరకు అనేకసార్లు పదవులను లెక్క చేయకుండా రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి హరీష్ రావు అన్నారు.పోలీసులు ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు రక్షణ ఇచ్చిన విధంగానే,ప్రజాస్వామ్య పరిరక్షణ కు తోడ్పడాలని,కేసీఆర్ పాలనను సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గత పదేళ్ల పాలనలో ఎక్కడ ప్రతిపక్షం పై దాడులు జరగలేదని,అభివృద్ధి,సంక్షేమమే ఎజెండగా కేసీఆర్ పాలన సాగించారు అని ఆమె అన్నారు. హరీష్ రావు కార్యాలయం పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు స్పందన,పట్టణ అధ్యక్షుడు అనిల్,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ,మాజీ వైస్ చైర్మన్లు కొల్లూరి వేణు,బర్కం మల్లేష్,.మండల మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,మండల మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి చాంద్ పాషా,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీరటి శ్రీను,మండల నాయకులు సురేందర్ నాయక్,రత్నాకర్ రావు,కంటి గంగారాం,సాగర్ రావు,ప్రతాప్ రెడ్డి,రొట్టె శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాల పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఇటీవల వెలువడిన నీట్-2024 ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా 134వ ర్యాంకు సాధించిన సిద్ధార్థ పాఠశాల పూర్వ విద్యార్థిని కోడం ప్రణతిని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెలువరించిన ఫలితాల్లో AEE ఉద్యోగం సాధించిన మిట్టపల్లి శ్రీలేఖను సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల కరస్పాండెంట్ నాగుల సంతోష్ ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా నాగుల కరస్పాండెంట్ సంతోష్ మాట్లాడుతూ తమ విద్యార్థులు అకుంఠిత దీక్షతో ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత స్థానానికి ఎదగడం చాలా సంతోషకరమైన విషయమని అందుకు మా పాఠశాల పునాదిగా మారడం తమకు గర్వకారణమని,వీరే కాక ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ,పోటీ పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని వారందరినీ కూడా సన్మానించడానికి ఒక కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.విద్యార్థినులు కోడం ప్రణతి,మిట్టపల్లి శ్రీలేఖలు మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని నిరంతర శ్రమ చేయడం వల్లే మేము ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని అందుకు సిద్ధార్థ పాఠశాలలో చదివిన చదువు మమ్మల్ని ఎంతో ప్రభావితం చేసిందని,మేము ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి మా సిద్ధార్థ పాఠశాల పాత్రను మరువలేమని పాఠశాలకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ నాగుల సంతోష్,ప్రిన్సిపాల్ సుధాకర్,తల్లిదండ్రులు కోడం శ్రీనివాస్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

### - రూ. 50వేల ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్**



అనారోగ్యంతో హుజురాబాద్ పట్టణంలోని బండ అంకూస్ వాడకు చెందిన తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ రమేష్ మృతి చెందగా శనివారం ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. రమేష్ కుటుంబానికి అండగా ఉంటానని, ఎలాంటి సహాయమైనా తనకు తెలిపాలని ఆయన అన్నారు. రమేష్ తన టీం లో మంచి ప్రతిభ కలిగిన కార్యకర్త అని, ఎక్కడ పని ఉన్న అక్కడికి వచ్చి ఉండేవాడని ఆయన గుర్తు చేసుకున్నారు.

**పలువురి పరామర్శ....**

అనారోగ్యంతో మృతి చెందిన బండి రమేష్ కుటుంబాన్ని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, రిటైర్డ్ సిఐ దాసరి భూమయ్య, హుజురాబాద్ మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఇమ్మడి దయాకర్, మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, బత్తుల సమ్మయ్య, బండ రఘు, బండ కిషన్, తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజిని కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం ఇంచార్జీ కొంగంటి రాజ్ కుమార్, కమలాపూర్ మండల ఇంచార్జీ కోవ రాజ్ సాగర్, వర్దన్నపేట మండలం ఇంచార్జీ సందీప్, మండల పార్టీ అధ్యక్షులు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపల్లిలో సేఫ్టీ మోకుల శిక్షణ కార్యక్రమం

**సూర్య - మానకొండూర్ :**



గీత వృత్తిలోని తాటిచెట్టు ప్రమాదాలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం శిక్షణ కార్యక్రమం మానకొండూరు మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యాదగోని బుచ్చయ్య గౌడ్ ,జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్,మనకొండూర్ మండల అధ్యక్షులు నేరెళ్ల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల గీత కార్మికులు శిక్షణకు హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎక్సైజ్ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడ్డ సేఫ్టీమోకుల శిక్షకులు పాల్గొని వివిధ గ్రామాల గీత కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మ్యాదగోని బుచ్చయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సాంప్రదాయ వృత్తి విధానాన్ని కొనసాగిస్తూ అనేకమంది గీతా కార్మికులు తాడిచెట్టు ప్రమాదంలో అసువులుబాయడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గల వివిధ సొసైటీలలో గల మెంబర్లకు సేఫ్టీమోకులు ఉచితంగా అందించి ఇట్టి ప్రమాదాల నివారించాలని, అదేవిధంగా సేఫ్టీ మోకులకు సరిపడా బడ్జెట్ ను ప్రభుత్వం వెంటనే కేటాయించి, ప్రమాదాల నివారించి గీత కార్మికుల యొక్క జీవన విధానాన్ని మెరుగుపరచాలని కోరడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మానకొండూరు గౌడ సంఘం అధ్యక్షుడు బండి చంద్రయ్య గౌడ్ ,నాగుల వెంకన్న గౌడ్, బండి నాంపల్లి గౌడ్ ,బొంగుని పోషమల్లు గౌడ్ ,తాళ్లపల్లి మృత్యుంజయం గౌడ్ , బండి పరుశురాములు గౌడ్, ఏగోలపు శ్రీనివాస్ గౌడ్ ముంజంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు, స్థానిక గౌడ సంఘం సభ్యులు నాయకులు ఉన్నారు....

## వర్ష కొండ సబ్ స్టేషన్లో సమస్య పరిష్కారం

**సూర్య ఇబ్రహీంపట్నం**

నెల రోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా, వ్యవసాయ వినియోగం పెరగడం, అన్ని ఫీడర్లలో లోడ్ పెరుగుదల అనూహ్యంగా నమోదు కావడం, వర్ష కొండ సబ్ స్టేషన్ లో పట్టణ, గ్రామీణ 11కెవి ఫీడర్లు రెండు కలిపి ఒకే బ్రేకర్ కు అనుసంధానించి ఉండటం వలన గత రెండు రోజులుగా ఎక్కువగా అంతరాయాలు నమోదు కావడం జరిగినది.శనివారం జిల్లా ఎన్పీడీసీ విభాగము నుండి డీఈ రవీందర్, డీఈ టెక్నికల్ గంగారాం వర్షకొండ సబ్ స్టేషన్ పరిశీలించి ప్రస్తుత లోడుకు అనుగుణంగా బ్రేకర్ ను సరిదిద్దడం జరిగిందని మెట్పల్లి డిఇ తిరుపతి తెలిపారు. ఇలాంటి అసౌకర్యం రైతులకు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఎంపీడీఓ, ఎంపివో లకు సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండల గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ సుదర్శన్ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సంద ర్భంగా శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కాజా, మండల అధ్యక్షుడు మామిడిపల్లి. తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి జంగపల్లి.నరేష్, కోశాధికారి బందరి.అశోక్, నాయకులు ఎండి. ముస్తఫా, రాజేశం, రమేష్, మహేందర్, రాజయ్య, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్ విద్యార్థినికి న్యాయం చేయాలంటూ ప్రైవేట్ హాస్పిటల్ స్టాఫ్ అసోసియేషన్ నిరసన ర్యాలీ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



దుండగులచే అత్యాచారం గావించబడి,హత్యకు గురైన డాక్టర్ మౌమిత కు న్యాయం చేయాలని సిరిసిల్ల ప్రైవేట్ హాస్పిటల్ స్టాఫ్ అసోసియేషన్ నిరసన ర్యాలీ చేపట్టారు.కలకత్తాలో మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న డాక్టర్ మౌమితను కొందరు బలవంతంగా అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని సిరిసిల్ల ప్రైవేట్ హాస్పిటల్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌక్ నుండి గాంధీచౌక్,నేతన్న విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ దేశంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా నేటికీ మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు ఆగడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్లకు రక్షణ కల్పించాలని,నైట్ డ్యూటీ చేసే డాక్టర్లకు సెక్యూరిటీ పెంచాలని కోరారు.డాక్టర్లపై దాడులు, అత్యాచారాలు భవిష్యత్తు తరాలకు మంచిది కాదని అన్నారు.మౌమిత పై అత్యాచారానికి పాల్పడిన దోషులను వెంటనే కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శంకర్, మహేష్,నాయక్,రఘు,కృష్ణ,కే.సంతోష్,గౌస్, సౌమ్య,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తప్పనిసరిగా శానిటేషన్ చేయాలి

**సూర్య, కమాన్‌పూర్**



కమాన్‌పూర్ మండలం గ్రామాల్లో తప్పకుండా శానిటేషన్ చేయాలని మంథని డివిల్పిఓ కొమ్మెర సతీష్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గ్రామ పంచాయతీని, పారిశుధ్య పనులను ఆయన తనిఖీ చేశారు. ముందుగా గ్రామపంచాయతీలోని ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వాటర్ ట్యాంకుల్లో తప్పకుండా శానిటేషన్ చేయాలని మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయాలని అన్నారు. ముఖ్యంగా నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ప్రజలు తమ ఇండ్ల వద్ద ఎటువంటి మురికి నీరు లేకుండా చూసుకోవాలని మురికి నీరు వల్ల దోమలు పెరిగి జ్వరాలు వచ్చే సూచనలు ఉన్నాయని అన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ కాటం భాస్కర్ గ్రామ కార్యదర్శి ప్రసాద్ కారోబార్ రాచకొండ భీమరాజు ఆనారు.

## రైస్ మిల్లును సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం భోజన్నపేటలోని త్రివేణి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శు క్రవారం విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రైస్ మిల్లును సందర్శించారు. అనంతరం మిల్లులో ఉన్న వరి ధాన్యం అధిక మొత్తంలో కాలిపోవడంతో సంబంధిత అధికారులతో మాట్లాడారు. బాధితులకు అండగా ఉంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, రైస్ మిల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం అందించాలి

**సూర్య మంథని**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మంథని పట్టణ సుందరీకరణ చేయుటకు ప్రధాన రహదారుల డివైడర్ల పై టెర్మినేలియా, రాయల్ ఫార్మ్, ఆల్మండ్ వివిధ రకాల ఆకర్షణీయమైన చెట్లనునాటే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి నిర్వహించారు. అలాగే ప్రతి ఇంటికి, ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించుకొని భవిష్యత్ తరానికి మంచి వాతావరణాన్ని అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి , కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, గుండ విజయలక్ష్మి పాపారావు, కొట్టే పద్మ రమేష్, వేముల లక్ష్మి సమ్మయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చారిత్రక కట్టడాల పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం

## -రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి.. -కాకతీయుల శిల్పసంపదకు ప్రతీక

## -అద్భుత వనమూలికలకు నిలయం.. -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి

**సూర్య-పెద్దపల్లి టౌన్**

ప్రాచీన చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కట్టడాల పరిరక్షణలో రాష్ట్ర పాలకులు ఘోరంగా విఫలం అయ్యారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 22కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరిఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, 12వ శతాబ్దంలో కాకతీయులకాలంలో రామగిరికొండపై నిర్మించిన రామగిరికోట కాకతీయుల శిల్ప, సాంస్కృతిక సంపదకు తార్కాణంగా నిలుస్తుందన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న కోటను వీక్షించడానికి శ్రావణమాసంలో పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చి ఇక్కడి రాతి కట్టడాలు, శిల్ప కళానైపుణ్యాన్ని చూసి ఆనందపడుతారని తెలిపారు. గొప్ప సంస్కృత కవులలో ఒకరైన కాళిదాసు, రామగిరికోట ద్వారా మేఘదూత గేయ పద్యాన్ని రచించారని వివరించారు. రామాయణ కావ్యంలో సైతం రామగిరికోట ప్రస్తావన ఉందని పేర్కొన్నారు. కోట ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఔషధ మొక్కలు లభిస్తున్నాయని, ఔషద మొక్కల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ అడవిని ఔషధమొక్కల సంరక్షణ కేంద్రంగా ప్రకటించాలని సూచించారు.



### పట్టించుకోని జిల్లా నేతలు...

ప్రాచీన చరిత్రకు ఆధారభూతంగా నిలుస్తున్న కట్టడాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సురేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జిల్లా నుండి జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పే నేతలు ఉన్నప్పటికీ రామగిరిఖిల్లా పట్ల వివక్ష చూపడం అన్యాయమన్నారు. నిత్యం అద్భుత ఖిల్లా మీదుగా ప్రయాణించే మంత్రులకు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

### ప్రభుత్వం ప్రతిపాదనలు చేయాలి..

చారిత్రక కట్టడాల పరిరక్షణ అంశంలో కేంద్రంలోని బిజెపి సర్కారు సానుకూలంగా ఉందని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే జాతీయ కట్టడాల పరిరక్షణ జాబితాలో రామగిరిఖిల్లాకు స్థానం లభిస్తుందని సురేష్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తమవంతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.

## గాయత్రి విద్యానికేతన్ లో రక్షాబంధన్ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో పాఠశాల విద్యార్థినిలు అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా విద్యార్థులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. పాఠశాల ఉపాధ్యాయినీలు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**

కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కాలేజ్‌లో డాక్టర్‌పై జరిగిన అత్యాచారం ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు నారగోని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. వైద్య వృత్తిదారుల భద్రతపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని అన్నారు. వైద్యుల రక్షణకు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నిరోధానికి అవసరమైతే చట్టసవరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు గుండేటి రాజేష్, మంథని రఘు, నోమూరి శ్రీధర్, మడిపల్లి బాపయ్య, రవి, చిగురు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఆసుపత్రుల బంద్

### -ఐఎంఏ ఆధ్వర్యంలో ర్యాలీ

**సూర్య-పెద్దపల్లి టౌనం**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈరోజు పెద్దపెల్లి లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లందరూ ఓపిని బైక్ కట్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బెంగాల్లో నీ కలకత్తా నగరంలో మెడికల్ కాలేజీలో డాక్టర్ ట్రైనింగ్ చేస్తున్న జూనియర్ డాక్టర్ని కిరాతకంగా సామూహిక అత్యాచారం చేస్ చంపడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీలో ఐఎంఏ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రణీత్ సీనియర్ డాక్టర్లు డాక్టర్ టివి రావు, డాక్టర్ మల్లేశం, డాక్టర్ విజయ మేం, డాక్టర్ రోహిత్, డాక్టర్ స్వరూప్ కిరణ్ , డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్ కి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వ వినోద్, విజిత్ రావు, హరీష్, ఆనంద్ రావు, అనిల్, భాష మరియు వివిధ హాస్పిటల్ సిబ్బంది సమాజ సేవకులు వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.




## మాజీ సర్పంచ్ 'భోగే' గుండెపోటుతోమృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భోగే.లింగయ్య(54) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. సెంటినరీ కాలనీలో సింగరేణి క్వార్టర్ లో నివాసం ఉంటున్న ఇతనికి ఆకస్మికంగా చాతిలో నొప్పి రావడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. అంత్యక్రియలు రత్నాపూర్ గ్రామంలో జరిగాయి.ఈయనకు భార్య,ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉనా న్రు. ఈయన అకాల మృతి పట్ల శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు, పీఏసీసీ అధ్యక్షుడు ఇనగంటి భాస్కర్ రావు, స్థానిక కాంగ్రెస్ నాయ కులు తోట చంద్రయ్య గంటా వెంకట రమణారెడ్డి,అరెల్లి దేవక్క కొము రయ్య, కండే. పోశం, ముత్యల శ్రీనివాస్, కాటం సత్యం, కొండు అంజన్న, మాజీ సర్పంచ్ లు పల్లె ప్రతిమాపీవీరావు, ఎండీ మంజూర్, కెక్కేర్ల శ్రీని వాస్,మాజీ వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్, నాయకులు సందేవేన కుమార్, భోగే సతీష్,గడ్డం సది,అంగూరి రమేష్, తదితరులు సంతాపం వెలిబుచ్చారు.

## మాజీ సర్పంచ్ 'తీగల' కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని నాగేపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి తీగల మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. తీగల మల్లక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క - కొమరయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఎండీ.మంజూరు, ముస్త్యాల శ్రీనివాస్,ఉడుత శ్రీనివాస్,కాటం సత్యం సంతాపం వెలబుచ్చారు.

## కల్వచర్ల హైస్కూల్లో వృక్ష రక్షాబంధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచెర్ల జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ వృక్ష రక్షాబంధన్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బయాలజీ ఉపాధ్యాయుడు గసిగంటి దేవేందర్ పర్యవేక్షణలో విద్యార్థులందరూ పర్యావరణహిత రాఖీలు తయారు చేసారు. పాఠశాలలోని మొక్కలు నాటి, మిగతా మొక్కలన్నింటికీ రాఖీలు కట్టి వృక్షాల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ, వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని గొప్పగా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తూము.శోభన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ కు స్వచ్ఛధనం- పచ్ఛధనము అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి స్వచ్ఛ ధనము-పచ్ఛధనము అవార్డు లభించింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, మంథని డీఎల్పీఓ కొమ్మెర సతీష్, పెద్దపల్లి డీఎల్పీఓ వేణుగోపాల్ లు రత్నాపూర్ స్పెషల్ ఆఫీసర్, మిషన్ భగీరథ ఏఈ మర్రి శృతి, పంచాయతీ సెక్రటరీ గంగూల సతీష్ కు షీల్డ్ ను అందించారు. ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటిన%శీ%దుకు ఈ అవార్డ్ ను అందించారు.

## దేశం,ధర్మం,జాతి ఐక్యత కోసం రక్షాబంధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల బీజేపీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రగతి హై స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వాణి సెకండరీ స్కూల్,కాకతీయ, రెయిన్ బో స్కూళ్లలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి, విద్యార్థులకు భారత దేశ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనమందరం దేశానికి రక్ష అని, ఒకరికి ఒకరు సోదర, సోదరి భావంతో ఉండాలని మండల బీజేపీ అధ్యక్షుడు మొల్మురి.శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు వేల మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కమలాకర్, తీగల శ్రీధర్,కందుల మహేష్, మైదా మహేష్, సందీప్, పాఠశాల కరస్పాండెంట్ అబ్బ కేశవరెడ్డి, రామ్ తిరుపతి రెడ్డి, బాల శ్రీనివాస్, భూమ్ రెడ్డి బుద్ధుల తిరుపతి పాల్గొన్నారు.

## మంథని సివిల్ హాస్పిటల్ డాక్టర్ పై చర్యలు తీసుకోండి

### -కలెక్టర్ కు విన్నవించిన నాయి బ్రాహ్మణులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని సివిల్ హాస్పిటల్ సూపరెండెంట్ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,రామగిరి మండల శాఖ అధ్యక్షులు గొల్లపల్లి రాజమల్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు సంఘం సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ ఆసుపత్రిలో పేషంట్ కేర్ బాధ్యతలు నిర్వహిస్తున్న విష్ణుభక్తుల పూర్ణిమ ను స్వాతంత్ర దినోత్సవ వేడుకల రోజు డాక్టరు. రాజశేఖర్ తన బూట్లను తుడవమని, అందులో ఉన్న ఇసుకను తీసివేయమని ఆదేశించాడని వారు ఆరోపించారు. బ్రిటిష్ పరిపాలన లాగా చేస్తున్నా రాజశేఖరను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రం పరమేష్, శ్రీమర్తి. సంపత్,మంథని సురేష్, బొమ్మకంటి మల్లేష్,సమ్మెట మల్లేష్, మంథని లక్ష్మన్,మంథని హరీష్,తిరుపతి పాల్గొన్నారు.

## సింగరేణి డిస్పెన్సరిలో నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటనరీ కాలనీ సింగరేణి డిస్పెన్సరీ లో శనివారం మెడికల్ స్టాఫ్ నల్ల బ్యాడ్జ్ తో నిరసన వ్యక్తం చేశారు.కోల్ కత్తా లో డాక్టర్ మౌమిత పై జరిగిన హత్యాచారం కి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి, సంఘీభావం ప్రకటించారు. మెడికల్ స్టాఫ్ డాక్టర్. ఆశ,సీనియర్ స్టాఫ్ నర్సు దుబ్బాక. జ్యోతి రెడ్డి,సింధు, ప్రసాద్, తిరుపతి, మధు, లహరి, రాణి, మంగమ్మ, నాగరాజు, భాస్కర్,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ద సేవియర్స్ సేవ్ ద డాక్టర్స్

### - నిరసన తెలిపిన సింగరేణి డాక్టర్లు జూనియర్ డాక్టర్లు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



కలకత్తా ఆర్జికర్ మెడికల్ కళాశాల హాస్పిటల్ లో పీజీ ట్రైనీ డాక్టర్ పై అత్యంత పాసవికంగా లైంగిక దాడి చేసి హత్య చేయడానికి నిరసిస్తూ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో విధులకు ఎలాంటి ఆటంకం లేకుండా వైద్యులు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కిరణ్ కుమార్ రాజ్ మాట్లాడుతూ ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు మునుందు ఇలాంటివి జరగకుండా ప్రభుత్వాలు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్స్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బీ.టెక్ సూపర్ న్యూమరరీ సీట్ల ప్రవేశాల కోసం రెండవ, చివరి దశ కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ మంథని-జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 2024-25 సంవత్సరానికి కేటాయించిన సూపర్ న్యూమరరీ బీటెక్ సీట్ల ప్రవేశాల ప్రక్రియలో భాగంగా మొదటి దశ కౌన్సిలింగ్ లో మిగిలిపోయిన 25 సీట్లకు రెండవ దశ, చివరి దశ కౌన్సెలింగ్ ఆగస్టు 20 ( మంగళవారం) ఉదయం 10:00 గంటలకు ఇదే కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెంలోని కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మిగిలిపోయిన 10 సూపర్ న్యూమరరీ సీట్లకు రెండవ దశ(సెకండ్ ఫేజ్) కౌన్సెలింగ్ ఈ నెల 22 న (గురువారం) ఉదయం 10:00 గంటలకు ఇదే కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడునని వారు అన్నారు. ఈ సీట్లు మెరిట్ ప్రాతిపదికన సింగరేణి అధికారుల, ఎన్.సి.డబ్ల్యూ.ఎ. ఉద్యోగుల పిల్లలకు కేటాయించబడునని, కావున అర్హతగల సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలు సంబంధిత ధృవీకరణ పత్రాలతో నిర్దేశించిన సమయానికి కౌన్సిలింగ్ కి హాజరు కావాలని వారు కోరారు.

# దేశ చరిత్రలోనే కొత్త రికార్డు తెలంగాణ రైతుల రుణ మాఫీ

**- రుణమాఫీ పైన బీఆర్ఎస్ పార్టీది అక్కసు మాత్రమే - రైతులను కావాలనే హరీష్ రావు, కేటీఆర్ రెచ్చగొడుతున్నారు**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**సూర్య వేములవాడ**

రుణమాఫీ పైన బీఆర్ఎస్ పార్టీది అక్కసు మాత్రమే అని,రైతులను కావాలనే హరీష్ రావు ,కేటీఆర్ రెచ్చగొడుతున్నారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేసారు.తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని,ఆగస్ట్ 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకు నెల రోజుల ముందే ఈ పథకాన్ని అమలు చేసి చూపించారని అన్నారు. ప్రభుత్వం 32.50 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసేందుకు రూ.31 వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం నిధులు కేటాయించి దేశంలోనే కొత్త రికార్డు నెలకొల్పిందని,జులై 15వ తేదీన రుణమాఫీ జీవో జారీ చేసిన ప్రభుత్వం.. మూడు రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయటం మొదలు పెట్టిందన్నారు. జులై 18వ తేదీన మొదటి విడతగా లక్ష రూపాయల స్లాబ్ వరకు రుణమున్న 11,50,193 మంది రైతు కుటుంబాలన్నింటికీ ఏకకాలంలో రూ.6098.93 కోట్ల రుణమాఫీ చేసిందని,జులై 30వ తేదీన అసెంబ్లీ వేదికగా రెండో విడత 6,40,823 మంది రైతులకు రూ.6190.01 కోట్ల రుణమాఫీ కార్యక్రమం అమలు చేసి ఒక లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రుణమున్న రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసిందన్నారు. ఆగస్ట్ 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభ వేదికపై ముఖ్యమంత్రి రాష్ట్రంలోని రైతులకు అసలైన స్వరాజ్యం వచ్చిందని.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్లు ప్రకటించారని అన్నారు. రాష్ట్రంలోని మూడో విడత కింద 4,46,832 మంది రైతులకు రూ.5644.24 కోట్లరుణమాఫీ కార్యక్రమం అమలు చేసి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ అవుతాన్నాయిని, ఆ రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారని, దీంతో రుణమాఫీలో కీలక ఘట్టం ముగియనుందన్నారు. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని రైతులను రోడ్లపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని,పదేళ్లలో కేసీఆర్ చేయలేని పని నెల రోజుల్లో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసారని అన్నారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వమే స్వయంగా చర్యలు తీసుకుంటోందని, గతంలో బీఆర్ఎస్ లాగా రైతులకు మేం రుణమాఫీ ఎగ్గొట్టలేదని అన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులకు 8500 కోట్లు ఎగ్గొట్టిన బతుకులు మీవని,లక్ష రూపాయల రుణమాఫీ ఐదేళ్ల పాటు చేసిన చరిత్ర కూడా మీదన్నారు. సాక్షాత్తు రైతులకు సంకెళ్లు వేసి నడిపించిన నీచ చరిత్ర కేసీఆర్ దన్నారు. ఒక్క రైతు బంధు ఇచ్చి అన్నదాతలను పదేళ్ల పాటు ఎండబెట్టారని, రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలను ఎత్తి వేసి రైతులను నాశనం చేశారని దుయ్యబట్టారు.దళిత,పేద రైతుల, అసైన్డ్ భూములను లాక్కున్నారని,బడా బాబులకు రైతు బంధు పేరుతో 24 వేల కోట్లు దోచిపెట్టి, రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీ ఏ మాత్రం లేదన్నారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో రైతులు కేసీఆర్ కుటుంబాన్ని ఛీ కొట్టారనిరుణమాఫీ పైన అసత్యాలు ప్రచారం చేస్తే అన్నదాతల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.రుణమాఫీ పైన కేటీఆర్, హరీష్ రావుతో పాటు బీఆర్ఎస్ నేతలు విషం చిమ్ముతున్నారని,రైతులకు రుణమాఫీ కావడం వారికి ఇష్టం లేదన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు అవుతుంటే కేటీఆర్ కళ్లలో నిప్పులు పోసుకుంటున్నాడని, మా ముఖ్యమంత్రి కదిలినా మెదిలినా బీఆర్ఎస్ గజగజ వణికిపోతోందన్నారు. ఎప్పుడైనా రైతులకు అండగా నిలబడింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని,భవిష్యత్తులో కూడా రైతులకు వెన్నుదన్నుగా మా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉంటుందన్నారు.ఉచిత విద్యుత్తును ఇస్తున్నాం.. కావాల్సిన సబ్సిడీలను కొనసాగిస్తున్నాంమని, కౌలు రైతులకు రైతు భరోస్తా ఇస్తామని, రైతు కూలీలకు సాయం చేస్తామన్నారు. రైతుకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకొని తీరుతాం అని, రైతు పేరు చెప్తే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుకు వచ్చేలా అన్నదాత కు అండగా ఉంటామన్నారు.

## మరణంలోనూ అమ్మ మహోపకారం

**- నేత్రదానంతో ఇద్దరికి కంటి వెలుగులు**

**- ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు**

**- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



తల్లి మరణించిన విషాదంలో కూడా ఆమె కుమారులు సమాజ కోసం మృతురాలి నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. 8వ కాలనీ సంతోష్ నగర్ చెందిన బొద్దుల రమ(40) శ్వాస సంబంధిత సమస్యలతో గురువారం మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నేత్రదానం గురించి తెలుపగా అంతా దుఃఖంలో ఉన్న వారి కుమారులు సాయికిరణ్ సాయి గణేష్ తమ తండ్రి సుధాకర్ ని ఎప్పుడో కోల్పోయిన ఇప్పుడు తల్లి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ సలహాదారు నూకా రమేష్ రాజా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను టెక్నీషియన్ ఆరిఫ్ చే రాత్రి సేకరించి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంకుకు తరలించారు కార్యక్రమంలో వారి మామలు బరిబడ్ల రమేష్ బరిబడ్ల స్వదేశ్ తదితరులు పాల్గొన్నారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, సలహాదారులు నూక రమేష్ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షురాలు వెల్ది కవిత ఆనంతరాములు, నాయకులు మారెల్లి రాజిరెడ్డి, ముకిరి రాజు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అభినందించారు బంధుమిత్రులు పాల్గొని సంతాపం తెలిపారు.

### బాల్య మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య , ఇల్లందకుంట**



1996-97 10వ తరగతి బ్యాచ్ మిత్రుడు శ్రీరాముల పల్లి కి చెందిన బొద్దుల శ్రీనివాస్ గత పదిరోజులక్రితం రోడ్డు ప్రమాదములో చనిపోవడం , మరుసటి రోజున ఇల్లందుకుంట గ్రామంలో కరెంట్ ప్రమాదం లో చనిపోయిన కందల శ్రీనివాస్ ( గన్ను) ల కుటుంబలకు మేమున్నామని శనివారం వారి కుటుంబలకు ఒక్కొక్కరికి 25వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు.



## రుణమాఫీ కోసం రైతుల ధర్నా..

**- బ్యాంకు ఎదుట బైఠాయింపు - అధికారులు సర్ది చెప్పడంతో విరమణ**

**సూర్య మెట్‌పల్లి:-**

రైతుల రుణ మాఫీ కాలేదని రైతులు మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామ కెనరా బ్యాంకు ఎదుట రోడ్డు పై శనివారం బైటయించి ధర్నా నిర్వహించారు.బ్యాంకు అధికారులు రైతుల డేటాను పంపకపోవడంతో రుణ మాఫీ కాలేదని ఆరోపించారు. స్పందించిన బ్యాంకు అధికారులు డేటాను పంపించినప్పటికి, సాంకేతిక సమస్యతో రుణమాఫీ కాలేదని తెలిపారు.ధర్నాతో ట్రాఫిక్ స్థంభించడంతో ధర్నా స్థలానికి సీఐ నిరంజన్ రెడ్డి చేరుకొని బ్యాంక్ అధికారులతో మాట్లాడి లోపాలను సరి చేపిస్తామని హామీ ఇచ్చి రైతులను సముదాయించి ధర్నా విరమింపచేశారు

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూలవాగు

**- నిలిచిన రాకపోకలు**

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలం లోని మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మూలవాగుపై ఉన్న లో వంతెనలు కొట్టుకుపోయి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.మండలంలోని మూలావాగు పై నిమ్మపల్లి-వట్టిమల్ల వేంకట్రావుపేట - బావుసాయిపేట,మామిడిపల్లి - నిజామాబాదు గ్రామాల మధ్య ఉన్న లో లెవెల్ వంతెనలు పై నుండి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో రైతులు వాగు ఆవతలి పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు ,అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మెడికో విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య కోనరావుపేట**




బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో జూనియర్ డాక్టర్ పై అత్యాచార ఘటనను నిరసిస్తూ కోనరావుపేట మండలం నిమ్మ పల్లి లో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మెడికో విద్యార్థిని అత్యాచార ఘటన దురదృష్టకరం అన్నారు. అత్యాచార ఘటనకు పాల్పడిన దుండగులను బహిరంగంగా ఉరి తీయాలి డిమాండ్ చేశారు, 78 సంవత్సరాల భారతావనిలో చిన్నపిల్లల నుంచి ముసలి పండు వరకు మహిళలకు భద్రత లేకుండా పోయింది. గాంధీ గారు ఎప్పుడైతే అర్ధరాత్రి మహిళా స్వేచ్ఛగా ప్రయాణం చేస్తదో అప్పుడే స్వతంత్రం వచ్చినట్టు అని అన్నారు. కానీ మహిళలకు వారు పనిచేసే ప్రదేశాల్లో కూడా భద్రత లేకుండా పోయింది . నిర్భయ, దిశా చట్టాలు ఉన్న మానవ మృగాల్లో ఇంకా భయం లేకుండా పోతుంది. సమాజంలో మార్పులు రావాలి ఈ కార్యక్రమంలో చెపురి గంగాధర్,అజీమ్ పాషా , పెంతల శ్రీనివాస్ , శ్రీదర్,రాజు నాయక్, వల్ల్య నాయక్, వినోద్ నాయక్ , మధు పాల్గొన్నారు.

## నిందితులను వెంటనే శిక్షించాలి

**సూర్య రుద్రంగి**



కోల్ కాతా లో ఆర్జికర్ ఆస్పత్రిలో ఈ నెల 9న జూనియర్ వైద్యు రాలిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు శనివారం మండల కేంద్రంలోని ఇందిరాచౌక్ లో మానవహారం నిర్వహించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ స్వాతంత్ర భారతవనిలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని ఇటువంటి ఘటనలకు నిందుతులను గుర్తించి కఠినంగి శిక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళల భద్రతపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్వరంతో మహిళ మృతి

**- మామిడి పెల్లిలో విషాదం**

**సూర్య కోనరావుపేట**



జ్వరంతో బాధపడుతూ మెరుగైన వైద్యం అందక ఓ మహిళ మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బడుగు ఇందిర (43) గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ, చికిత్స కోసం వేములవాడలోని ప్రైవేట్ హాస్పిటల్ వెళ్ళగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించాలని వైద్యులు సూచించడంతో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఇందిర మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి భర్త భూమయ్య, కూతుళ్లు శ్వేత, వైష్ణవి,కుమారుడు రాహుల్ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన వార్డు కౌన్సిలర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణం స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ చేతుల మీదుగా శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో 17వ వార్డులో అర్హులైన ఐదు మందికి శనివారం చెక్కులను అందజేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. వార్డుకు చెందిన కే పద్మ కు 16,000 రూపాయలు,సాజీదా కు 29,500 రూపాయలు,జి పావని కి 45 వేల రూపాయలు,ఎం. సుజిత కి 14,000 రూపాయలు కె.దేవదాస్ కు19,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ కు సంభంధించిన చెక్కులను కౌన్సిలర్ వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కు అందుకున్న లబ్ధిదారులు సిరిసిల్ల శాసనసభ్యులు,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు పంతం శ్రీనివాస్, వార్డు సభ్యులు కొమాకుల ఆంజనేయులు, వంగరి గోపి, పంతం రవి, శ్రీపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### కస్తూరిబా గాంధీ పాఠశాల ఎదుట

# విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**సూర్య జూలపల్లి**

మండలంలోని తెలుకుంట గ్రామంలోగల కస్తూరిబా గాంధీ పాఠశాల, కళాశాల ఎదుట శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. వరుసగా ఆది, సోమవారాలు సెలవులు రావడంతో విద్యార్థులను ఇంటికి తీసుకు వెళ్లడానికి సుదూర ప్రాంతాల నుండి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకోగా వారిని పాఠశాలలోనికి అనుమతిం చకుండా గేటు బయటనే ఉంచి సెలవులు లేవు విద్యార్థులను పంపమని తెలుపగా ఆందోళన నిర్వహించారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పిల్లలను తమ ఇంటికి తీసుకు వెళ్దా మని వివిధ జిల్లాల నుండి వచ్చామని మానవతా దృక్పథంతో పిల్లలను పంపాలని వేడుకున్నా కానీ



వినకుండా పోలీసులను పిలిపించడం తో పాఠశాల ఇన్చార్జి పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవులకు పిల్లలను పంపమని అడిగితే పోలీసులచే వెళ్లగొడతారా ఇదెక్కడి న్యాయం మా పిల్లలను మాతో పంపించకుంటే మీరు తీసుకొస్తారా అంటూ ప్రశ్నిస్తూ ఆందోళన నిర్వహించగా విషయాన్ని సూర్యప్రతినిధికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపగా కస్తూర్బా పాఠశాల ఇంచార్జ్ కవితకు ఫోన్ చేయగా స్పందించలేదు. వెంటనే విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవిని ఫోన్లో సంప్రదించగా ప్రభుత్వం సెలవులు ప్రకటించలేదు విద్యార్థులను పంపేది లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. భూపాలపల్లి, హుజురాబాద్, నిజామాబాద్, హుస్నాబాద్, కరీంనగర్, గోదావరిఖని తదితర ప్రాంతాలన ఁండి వచ్చి గత్యంతరం లేక విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు బాధతో వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సెలవులు లేకుంటే ముందుగా మాకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వలేదని తెలిపారు.

## వైద్య విద్యార్థిపై పైన జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ ఐఎంఎ నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కలకత్తాలో జరిగిన పీజీ వైద్య విద్యార్థిపై పైన జరిగిన అత్యాచారాన్ని ఐఎంఎ, తానా తీవ్రంగా ఖండిస్తూ ఈ అమానుష ఘటనను నిరసిస్తూ జాతీయ ఐఎంఎ తెలుగు ఆదేశాల మేరకు ఓపి చూడడం లేదు.. దీనికి నిరసనగా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్ డాక్టర్ చిట్టమల్ల ప్రదీప్ కుమార్ పాల్గొని ఇలాంటి మరోసారి పునరావృతం కాకూడదని వైద్యుల పట్ల మంచి గౌరవం ఉండాలని దీని తీవ్రంగా ఖండిచారు. బి.ఎన్.రావు డాక్టర్ అషిం డాక్టర్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి ఐఎంఎ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సిటి 36 డివిజన్ కి చెందిన యెన్ ఆర్ ఐ మొహమ్మద్ నుష్రత్ హుస్సేన్ 54 డివిజన్ కశ్మీర్ గడ్డ లోని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరగింది. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజ్ పార్టీ ఖండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన యెన్ ఆర్ ఐ నష్రత్ హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెదలకోసం చేస్తున్న డెవలప్మెంట్ మరియూ రైతులకోసం 2 లాక్స్ రుణమాఫీ ఇలా చాల మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. యెన్ ఆర్ ఐ లకు కూడ అండగా ఉంటాం అని కూడ సిఎం చెప్పినారు ఆని అన్నారు. ఈ చేరిక కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీల సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ కలిమొద్దీన్, జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ కరీం, జలీల్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి రాఖీ పంపిణీ

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి సందర్భంగా తమ MJR ఫౌండేషన్ ద్వారా ప్రతి ఇంటికి రాఖీలు, పసుపు, కుంకుమ బిజెపి మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షా బంధన్ అన్న, చెల్లెళ్ళు, అక్క ,తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ రోజు మండలంలోని అక్క, చెల్లెళ్ళకి రాఖీలు అందజేయడం సంతోషంగా ఉందని, వారికి ఎప్పుడు ఒక అన్నగా అండగా ఉంటానని తెలియజేశారు, ఇంటింటికి రాఖీలు అందజేయటం పట్ల ఆయా గ్రామాల్లోని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్శరాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, లక్ష్మయ్య, బామండ్ల రాజు, స్వామి రెడ్డి, సంపత్ మరియు మహిళలు పాల్గొన్నారు.



## సెయింట్ జార్జ్ పాఠశాల లో ఘనంగా రాఖీ వేడుకలు

**సూర్య ,కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈ లో రక్షాబంధన్ సందర్భంగా రాఖి పౌర్ణమి విశిష్టతను తెలుపుతూ నాటక ప్రదర్శన, నృత్య ప్రదర్శన తో వివరించారు . ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ పి ఫాతిమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కన ప్రదర్శనతో రాఖీ పౌర్ణమి విశిష్టత ను తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సోదర, సోదరి భావంతో ఒకరినొకరు రాఖీలతో శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ . భార్గవ్ వి .నిరంజన్ అధ్యాపక బృందం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్యం పాటించాలి

**- మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



రాయిక ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ద్య చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వాసుపత్రిని మండల ప్రత్యేక అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ గౌతమ్ రడ్డి ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు అలాగే ప్రజలకు వైద్య సేవలు మందులు ఏ విధంగా అందుతున్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు వీరి వెంట డిప్యూటీ డి ఎం మ్ హెచ్ ఓ జైపాల్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్ శశికాంత్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఆదివాసీల గ్రామమైన జగన్నాథ్ పూర్ లో హిందూధర్మ జాగరణ సమ రక్షణ సేవాసమితి అధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విశ్వశాంతిని కోరే ధర్మం హింధుధర్మమే అని,మనం హింధువులుగా జీవిద్దాం అని, పరమతాన్ని గౌరవిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ఆత్రం సచిన్ రాజ్,పెందూరు సుధాకరపటేల్,మోతే శంకర్పటేల్,దేవరి వేణు, చంధకర రాజు, పరచ ఈశ్వర్,ఆత్రంఅర్జున్, ఆత్రం రాము,భీముడు, రాజ్కుమార్, కోరెంగ సురేంధర్,దేవరావు,గెడం కీర్తన, కోరెంగా బాపురావ్,అత్రమ్ మాణిక్, రింగుభీం, ఈశ్వర్,షేకుమేస్త్రీ, పరచా అజిత్,ఈశ్వర్ పాల్గొన్నారు.



## ఈనెల 20న గీత జ్ఞాన యజ్ఞం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల గీతా ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి గీత జ్ఞాన యజ్ఞం నిర్వహిస్తున్నట్లు గీతా ప్రచార సేవాసమితి అధ్యక్షులు జనపాల శంకరయ్య తెలిపారు. సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ఈనెల 20 నుండి ప్రారంభమయ్యే గీతా జ్ఞాన యజ్ఞం సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. గీతా ప్రచార సేవా సమితి అధ్యక్షులు కోడం నారాయణ,డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర కాలభైరవ స్వామి దేవాలయం గాంధీనగర్ లో ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు బ్రహ్మచారి శ్రీ అక్షయ చైతన్య గారిచే భగవద్గీత 18 వ అధ్యాయం మోక్ష సన్యాసి యోగం పై ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. ఇలాంటి మంచి అవకాశాన్నిఅందరూ ఉపయోగించుకొని చక్కని జ్ఞానాన్ని పొంది ఆత్మజ్ఞానులు కావాలని భగవద్గీతలో మోక్ష సన్యాస యోగము ప్రముఖమైనదని అన్నారు. ఈ కరపత్రం ఆవిష్కరణలో అంకారపు కృష్ణ హరి, గజ్జల్లి రామచంద్రం,మెరుగు మల్లేశం,కొక్కుల రాజేశం,లకావత్ మోతిలాల్,వెల్దండి సంపత్, వెంగళ కమలాకర్ అనిత,దాసరి రాజేశం పాల్గొన్నారు.

## ఉన్మాదులపై ఉక్కు పాదం మోపేలా చట్టాలు ఉండాలి

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశికాంత్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



పశ్చిమబెంగాల్ రాష్ట్రం రాజధాని కోల్కతా ఆర్జికర్ వైద్య కళాశాలలో జరిగిన వైద్య పీజీ విద్యార్థి మోహితపై జరిగిన సామూహిక అత్యాచారం ను నిరసిస్తూ రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలతో వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికాంత్ రెడ్డిమాట్లాడుతూ సంఘటన పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి,వెంటనే బాధిత కుటుంబానికు న్యాయం చేయాలని,దోషులను త్వరగా పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు వైద్యం అందిస్తూ,ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులపై ఇలాంటి హత్యాకాండకు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్మాదులపై ఉక్కు పాదం మోపే విధంగా చట్టాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సతీష్,శ్రీకాంత్,ఉదయ్,రజిత,తేజస్విని, వాణి,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బెంగాల్ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

**- ధర్మారం హైస్కూల్లో విద్యార్థుల క్యాండిల్ ప్రదర్శన**

**సూర్య కోనరావుపేట**

బెంగాల్ లో ఆర్జీ కార్ హాస్పిటల్ లో జూనియర్ డాక్టర్ పై జరిగిన ఘటనకు నిరసనగా కోనరావుపేట మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అమ్మాయిలపై జరుగుతున్న దారుణాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీ నాయక్, ఉపాధ్యాయులు మధుకర్, చిరంజీవి, స్వప్న, భాగ్యలక్ష్మీ, నాగరాణి, పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ , ఫౌండేషన్ జీ ఎంఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఉపాధి అవకాశం

**సూర్య ఎండపల్లి**

ప్రతిమ ఫౌండేషన్ జీ ఎం ఆర్ వరలక్ష్మి ,ఫౌండేషన్ సమన్వయంతో నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత వృత్తి విద్య శిక్షణతో పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆర్గనైజర్ చందు ఒక ప్రకటనలో తెలిపారు సోలార్ కి ఇన్స్టాలర్ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఫీల్డ్ టెక్నీషియన్, టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ఏసీ టెక్నీషియన్, కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి కల్పించడం జరుగుతుందని వయస్సు 18 సంవత్సరాలు నుండి 30 సంవత్సరాల ఉండవలెనని ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్గనైజర్ కోరారు. మరింత సమాచారం కోసం. 93986 58369 సంప్రదించవలసిందిగా వారు తెలిపారు.

# బి.సి హక్కుల కోసం బి.సి న్యాయవాదులు ముందుండాలి

**- కరీంనగర్ బార్ లో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఐ ఎల్ పి ఎ నాయకులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బి.సి హక్కుల సాధన కోసం చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన బి.సి న్యాయవాదులు ముందుండాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాంసన్ అన్నారు. బి.సి హక్కుల సాధన ఉద్యమంలో బి.సి న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బి.సి న్యాయవాదుల సదస్సును పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కరీంనగర్ బార్ అసోసియేషన్ లో సీనియర్ న్యాయవాది కట్ట రమేష్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా 60 శాతం పైగా జనాభా కలిగిన బి.సి ప్రజలను ఇంకా మనుషులుగా గుర్తించడం లేదని, జనగణన కోసం 70 ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా నేటికీ బి.సి జనాభా లెక్కలు చేయడం లేదని, జనాభా లెక్కలు చేయకుండా బి.సి లకు రిజర్వేషన్లు పెంచి కోర్టులల్లో వేగిపోయేలా చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలంలో జరిగిన జనగణన తర్వాత ఇప్పటికీ జనగణన జరగలేదని, కుల జనగణన కోసం,



చట్టసభల్లో బి.సి వాటా కోసం కోసం దేశవ్యాప్త ఉద్యమం అవసరమని, ఆ ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరముందని అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో కుల జనగణన – ఒబిసి ల అభివృద్ధి, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు – సామాజిక న్యాయం, మహిళా కోటాలో బి.సి మహిళా వాటా, బి.సి ఓటర్ల బానిసత్వం – పాలక వర్గాల ధోరణి అనే నాలుగు అంశాలపై ప్రముఖులైన బి.సి కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణ మోహన్, కర్ణాటక హై కోర్టు న్యాయవాది ఎస్ బాలన్, పూనే న్యాయవాది వాసంతి నల్వడా, ప్రొఫెసర్ సింహాద్రి, మధ్యప్రదేశ్ న్యాయవాది వినాయక్ ప్రసాద్ లాంటి వారు ఈ సదస్సులో బి.సి ల స్థితిగతులు, భవిషత్ ఉద్యమం పట్ల ప్రసంగిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కట్ట రమేష్ మాట్లాడుతూ కాకా కలెక్కర్, మండల్ కమీషన్ లాంటివి ఎన్ని నివేదికలు ఇచ్చినా , ఎన్ని పోరాటాలు చేసినా ప్రధాన రంగాలైన న్యాయ వ్యవస్థ, రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో నేటికీ బి.సి లకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సామాజిక న్యాయ సమరంలో న్యాయవాదులు ముందుండాలని, బి.సి సమాజం ఐక్యతగా సాగి చట్టసభల్లో, న్యాయ వ్యవస్థలో వారి వాటా వారు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25 న హైదరాబాద్ లో జరుగు బి.సి న్యాయవాదుల రాష్ట్ర సదస్సును వియవంతం చేయడంలో కరీంనగర్ జిల్లా న్యాయవాదులు ముందుండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్రక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్, జూకూరి మహేష్, కరీంనగర్ బార్ అససియేషన్ లైబ్రరీ సెక్రటరీ కటకం రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ రవి పటేల్, కార్యనిర్వహక సభ్యులు కొండ్ర లక్ష్మణ్, న్యాయవాదులు వాసాల నరేష్, గొంటి మధు, బొజ్జ స్వామి, రాజేష్ యాదవ్, రవీంద్ర స్వామి, మనోహర్ పటేల్, వెన్నం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహా చండీయాగం

**- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు - యాగశాలను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ దేవాలయ ఆవరణలో శ్రీ మహా చండీయాగం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం గోమాత పూజతో ప్రారంభమైన ఈ మహా చండీ యాగం శనివారం కూడా కొనసాగింది. శనివారం నాటి యాగ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి దంపతులు, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ దంపతులు,మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ దంపతులు, సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ దంపతులు, హిందూ సాంస్కృతిక సమితి అధ్యక్షులు పత్తిపాక సురేష్ దంపతుల తోపాటు పలువురు పట్టణ ప్రముఖులు పద్మశాలి సంఘ పెద్దలు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం సిరిసిల్ల ప్రజల సుఖ సంతోషాలు, సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ మహా చండీ యాగాన్ని తలపెట్టారు. పట్టణానికి చెందిన



వేదమూర్తులైన పద్మ బ్రాహ్మణోత్తములు మహా చండీ యాగం నిర్వహణ బాధ్యతలను నెరవేరుస్తున్నారు.

కలియుగంలో చండీ పారాయణకు మించిన శక్తిమంతమైన ఫలసాధనం మరొకటి లేదని శాస్త్రవచనం. ఇహపర సాధనకు, లోక కళ్యాణానికి చండీ హెూమం ఉత్తమం మార్గమని శాస్త్రాలలో లిఖించబడింది. ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హెూమం నిర్వహించడమే చండీ హెూమం. దేశోపద్రవాలు శాంతించడానికి, గ్రహాల అనుకూలతకు, భయభీతులు పోవడానికి, శత్రు సంహారానికి, శత్రువులపై విజయం సాధించడానికి తదితర కారణాలతో చండీ యాగం చేస్తారు. సిరిసిల్ల పట్టణంలో ఇటీవల నెలకొన్న సంక్షోభ పరిస్థితులను నివారించడానికి,పట్టణం తిరిగి పునర్ వైభవంతో వెలుగొందాలని, వస్త్ర పరిశ్రమ తిరిగి కొత్త పుంతలు తొక్కాలని,పట్టణంలోని నేత కార్మికులందరికీ ఉపాధి,ఆరోగ్యం,ఐశ్వర్యం సిద్ధించాలనే గొప్ప ఆశయంతో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చండీ యాగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**-చండీ యాగాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చండీ యాగశాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఆది శ్రీనివాస్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,పుర ప్రముఖులు కూడా చండీయాగశాలను సందర్శించారు.

# అర్హులైన అందరికీ పోడు పట్టాలు అందించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన అందరికీ పోడు పట్టాలు అందించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పోడు భూములకు పట్టాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో పోడు భూముల పట్టా కోసం 507 దరఖాస్తులను ప్రభుత్వానికి సమర్పిస్తే కేవలం 27 మందికే పట్టాలు వచ్చాయని , మిగిలిన లబ్ధిదారులకు కూడా పట్టాలు అందేలా చూడాలని ప్రభుత్వ విప్ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి,



కోనరావుపేట చెందుర్తి , గంభీరావు పేట, రుద్రంగి, కోనారావుపేట, ఎల్లారెడ్డి పేట, మండలాల్లోని గిరిజనులకు పోడు పట్టాలు రాలేదని, వీరి దరఖాస్తులను మరోసారి క్షేత్రస్థాయిలో రీ సర్వే నిర్వహించి పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు.వేములవాడ నియోజకవర్గం పరిధిలో మోత్కరావుపేట ,చందుర్తి రోడ్డు పనులు అటవీ అనుమతుల కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయాయని, ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఖానాపూర్ నుంచి హైదరాబాదుకు వయ రాయికల్ వెళ్ళడానికి 35 కిలోమీటర్లు మేర ప్రయాణం బారం తగ్గుతుందని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అటవీ ప్రాంతంలో 3.5 కిలోమీటర్లు వేసేందుకు అవసరమైన అనుమతులు త్వరగా అందేలా చూడాలని ప్రభుత్వ విప్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి ,జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**




సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని హ్యుమానిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ ఫన్నీ, డి. పస్తాం, ఫిజీషియన్ శ్రీ సాయి లు మాట్లాడుతూ వర్షాకాలములో మురుగు నీటి గుంతల వలన దోమల విస్తరణ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ నీరు నిలువకుండా పరిశుభ్రముగా ఉంచుకోవాలని, దోమకాటు బారిన పడకుండా జాగ్రతలు తీసుకొంటూ, జంకు ఫుడ్ కు, చల్లటి ఆహార పదార్థాలు ముట్టకుండా ఉంటే ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉంటారని వారన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ ధన సంపాదన కంటే.... ఆరోగ్య సంపద గొప్పదని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ నల్ల లక్ష్మి, ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వార్డులో పలు మొక్కలను పంపిణీ చేసి, మొక్కలను నాటారు. ఈ సదస్సులో హుజురాబాద్ తో పాటు పలు ప్రాంతాలలో వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## పురస్కారం పొందిన కిషన్ రావును అభినందించిన ఉద్యోగులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎం. కిషన్ రావుకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా పురస్కారం పొందినందుకు శనివారం ఉద్యోగులు ఆయనను ఘనంగా అభినందించారు. తన విధుల నిర్వహణ సక్రమంగా చేస్తున్నందుకు గుర్తుగా ఆయనకి అవార్డు లభించిందని పలువురు ఉద్యోగులు అన్నారు. విధులను సక్రమంగా నిర్వర్తిస్తే పురస్కారాలు పొందవచ్చని ఆయన నిరూపించారని అన్నారు.

## డాక్టర్ పై అత్యాచారం ఘటనపై నిరసన

**సూర్య, హుజురాబాద్**



కలకత్తాలో డాక్టర్ మౌనిత పై జరిగిన అత్యాచార ఘటన పట్ల ప్లకార్డులతో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త, కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ... వైద్యులకు రక్షణ లేని పరిస్థితి మంచిది కాదని, వైద్యులు ప్రాణాలను నిలిపే వ్యక్తులని ఆయన అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసరి నందన్, మంద సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్, బండారి కిష్టయ్య, కొలిపాక శంకర్, తిరుపతి, మండల్ సుష్మిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. విద్యార్థులకు రాఖీల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. తమ పాఠశాలలో పండుగల విశిష్టతో పాటు సామాజిక అంశాలపైన అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాఖీ పండుగా దేశ వ్యాప్తంగా జరుపుకునే పండుగని, నేను నీకు రక్ష..... నీవు నాకు రక్ష..... మనమందరం దేశానికి రక్ష అని, దేశభక్తి చాటుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు రాఖీ వేడుకలు

**సూర్య రుద్రంగి**



రాఖీ పండగ పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినిలు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నాచెల్లెల అనుబంధం తెలిపేదే రాఖీ పండగ అన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలతో ఏ విధంగా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.